RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 68 పేజీలు - 08 బుధవారం 04 ఫిబ్రవరి 2026

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపికకు నో అబ్జెక్షన్: సుప్రీం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. ఎమ్మెల్సీల ఎంపికకు అడ్డంకిగా తమ ఉత్తర్వులు లేవని తేల్చి చెప్పింది. గతేడాది ఆగస్టు 13 నాటి మధ్యంతర ఉత్తర్వుల్లోనే స్పష్టంగా చెప్పామని జస్టిస్ విక్రంనాథ్ ధర్మాసనం తెలిపింది. కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేసింది. తమ ఎన్నికపై జారీ చేసిన ఉత్తర్వులు ఎత్తివేయాలని అమిర్ అలీ సుప్రీంకోర్టులో వెకేట్ పిటిషన్ వేశారు.

అమిర్ అలీ పిటిషన్‌ను దాసోజు శ్రవణ్ వేసిన ప్రధాన పిటి షన్‌తో జతచేస్తూ ఈమేరకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ ధర్మాసనం మార్చి 19కి వాయిదావేసింది.



## మన సహనమే విజయానికి బాట

- విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం
- అదే ఇప్పుడు మనలను ముందకు తీసుకెళ్లింది
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోడీ
- ఎన్‌డిఎ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపిలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న మిగతా2లో...

## తెలంగాణలో దడ పుట్టిస్తున్న టైఫాయిడ్



- 202 మరణాలతో తెలంగాణ రెండో స్థానం
- దేశ వ్యాప్తంగా మొత్తం 1,075 మంది మృతి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 3:** టైఫాయిడ్ మరణాల్లో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉండటం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. దేశంలో టైఫాయిడ్‌తో ప్రాణాలు విడిచే ప్రతీ ఐదుగురిలో ఒకరు తెలంగాణకు చెందిన వారు అని ఆ నివేదిక వెల్లడించింది. 2023లో దేశంలో మొత్తం 1,075 మంది టైఫాయిడ్ కారణంగా చనిపోగా.. అందులో 202 మరణాలు ఒక్క తెలంగాణలోనే నమోదయ్యాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా టైఫాయిడ్‌కు సంబంధించిన గణాంకాలు.. తెలంగాణను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దేశంలో నమోదు అవుతున్న ప్రతీ 5 మరణాల్లో ఒకటి తెలంగాణ నుంచే ఉందని తాజాగా రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన రిపోర్ట్ వెల్లడించడం తీవ్ర కలకలం రేపుతోంది. 2023లో టైఫాయిడ్ బారినపడి 202 మంది చనిపోయినట్లు మిగతా2లో...

## ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

- మోడీ అమెరికాకు అమ్ముడు పోయారు
- ఆదానీ కేసులో మోడీకి భయం పట్టుకుంది
- అమెరికా ట్రేడ్ డీల్‌పై రాహుల్ విమర్శలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** అమెరికా, భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని మోదీ అమ్ముడుపోయి నట్లు పేర్కొన్నారు. ట్రంప్ వత్తిడికి మోదీ తలొగ్గి నట్లు ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో మీడియాతో రాహుల్ మాట్లాడారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసు వల్ల ప్రధాని మోదీ తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు ఆరోపించారు. అదానీపై అమెరికాలో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో మిగతా2లో...



## సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

- ఉచితాలను ప్రకటించడానికి కాదు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 3:** ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్న ట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో మిగతా2లో...

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల


- రైతులతో ముఖాముఖి ముచ్చటించిన మంత్రి
- యూరియా యాప్ పై సంతృప్తి వ్యక్తం చేసిన రైతులు
- తేనెటీగల పెంపకంతో అధికాదాయము పొందుతున్న రైతులు
- ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించిన మంత్రి



2లో

## దేశ గోప్యతను అడ్డుకోలేరు

- వాట్సాప్ ప్రైవసీ పాలసీపై విచారణ
- ఇక్కడి చట్టాలను గౌరవించకుంటే వెళ్లిపోండి
- మెటా సంస్థ తీరుపై సుప్రీం ఆగ్రహం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 :** ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై మిగతా2లో...

## రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

- నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది
- తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలనే హామికి చెల్లుచీటీ
- ఎక్స్ వేదిగా కెటిఆర్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 3:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని అన్నారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి యువత ఛీకొడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీ అని చెప్పి... ఇప్పుడు ఐదేళ్ల హామీ అంటూ మాటమార్చా రంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మిగతా2లో...

## అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయండి: బండి




2లో

## బడ్జెట్‌లో దక్కాల్సిన నిధులపై కార్యాచరణ

- వివిధ రంగాలకు కేటాయింపులపై ప్రణాళికలు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 3:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2026 -27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో రాష్ట్రానికి దక్కాల్సిన నిధులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శుల సమావేశం జరిగింది. సి.ఎస్ మిగతా2లో...

## మేడారం జాతర విజయవంతం

- ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాల్లో పనిచేస్తాం
- ఎక్కడా అవాంఛనీయ ఘటనలు లేకుండా
- జాతర పూర్తి మీడియాతో ఇష్టాగోష్టిలో మంత్రి సీతక్క



2లో

# మన సహనమే విజయానికి బాట

(మొదటి పేజీ తరువాయి)

భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నా మన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. పార్లమెంట్ కార్యకలాపాలకు ముందు ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సన్మానించారు. భారత్‌తో ట్రేడ్ డీల్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యం లో.. ఒప్పందం కోసం ప్రధాని చేసిన కృషికి గాను ఈ సన్మానం చేశారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష, అధికారపక్ష సభ్యుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కీలక భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులోభాగంగా ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంట్‌లో అనుసరించా ల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశం చేసారు.

# తెలంగాణలో దడ పుట్టిస్తున్న టైఫాయిడ్

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. అంతేకాకుండా దేశంలోని అన్ని టైఫాయిడ్ మరణాల్లో 19 శాతం తెలంగాణ నుంచి ఉన్నట్లు ఆ రిపోర్ట్ చెబుతోంది. టైఫాయిడ్ వ్యాప్తికి ప్రధాన కారణాలు.. కలుషితమైన ఆహారం, నీరు, పారిశుద్ధ్య సమస్యలు అని నిపుణులు చెబుతున్నారు. అయితే టైఫాయిడ్ బారిన పడ్డ వారికి.. చికిత్సలో ఆలస్యం చేయడం వల్ల పేగులు దెబ్బతినడం వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తుతున్నాయని ఆ నివేదిక హెచ్చరించింది. 2023కు సంబంధించి రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన మెడికల్ సర్టిఫికేషన్ ఆఫ్ కాజ్ ఆఫ్ డెత్ రిపోర్ట్ ప్రకారం.. మన దేశంలో టైఫాయిడ్, పారాటైఫాయిడ్ కారణంగా మొత్తం 1,075 మరణాలు నమోదైనట్లు తెలుస్తోంది. ఇక భారతదేశంలోనే రెండో అత్యధికంగా 202 మరణాలతో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. ఇక 377 మరణాలతో మొదటి స్థానంలో ఉత్తర్‌ప్రదేశ్ ఉంది. అయితే దేశంలోని జనాభాలో తెలంగాణ జనాభా కేవలం 2.5 శాతం మాత్రమే కాగా.. టైఫాయిడ్ సంబంధిత మరణాల్లో మాత్రం 19 శాతం వాటాను కలిగి ఉండటం.. రాష్ట్రంలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలుపుతోంది.మూడో స్థానంలో 118 మరణాలతో పంజాబ్.. 36 మరణాలతో ఢిల్లీ నాలుగో స్థానాల్లో నిలిచాయి. సాల్మొనెల్లా టైఫీ అనే బ్యాక్టీరియా కారణంగా టైఫాయిడ్ సోకుతుంది. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఈ సాల్మొనెల్లా టైఫీ బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుంది. అపరిశుభ్రమైన నీరు.. పైపులైన్లు వేసేటపుడు, మరమ్మతుల సమయంలో అందులో మురుగునీరు కలిస్తే.. వాటిని తాగడం వల్ల ఈ టైఫాయిడ్ విస్తృతంగా వ్యాప్తి చెందుతోంది. పరిశుభ్రత లేకుండా తయారు చేసే స్ట్రీట్ ఫుడ్, దాని తయారీలో ఉపయోగించే కలుషితమైన నీటిని వాడటం వల్ల.. ఎక్కువగా ఈ టైఫాయిడ్ బారిన పడుతున్నారు. నగరాల్లో నాలాలు, రోడ్లపై మురుగునీరు పొర్లడం, మురికివాడల్లో వ్యర్థాల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ఈ సాల్మొనెల్లా టైఫీ బ్యాక్టీరియా అతి వేగంగా వ్యాప్తి చెందుతుంది.అయితే టైఫాయిడ్ సోకిన చాలామంది.. దాన్ని ఒక సాధారణ జ్వరం అని భావించి నిర్లక్ష్యం చేస్తారు. మరికొందరు సొంతంగా మెడిసిన్ వేసుకుని తగ్గించుకుందామనే ప్రయత్నం చేస్తారు. కానీ ఇలాంటి నిర్ణయాల వల్లే వారి పరిస్థితి విషమించి ప్రాణాల మీదికి తెస్తోందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. సరైన సమయంలో ట్రీట్‌మెంట్ తీసుకోకపోతే.. ఈ టైఫాయిడ్ వల్ల పేగులకు రంధ్రాలు పడటం, రక్తంలో ఇన్ఫెక్షన్ రావడం, అవయవాలు చెడిపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు. సరైన సమయంలో సరైన మెడిసిన్ వాడకపోవడం, సాధారణ యాంటీబయాటిక్స్ పని చేయకపోవడం టైఫాయిడ్ రోగులకు మరో పెద్ద సవాలుగా మారిందని డాక్టర్లు తెలిపారు. నిపుణుల సూచించిన వివరాల ప్రకారం.. నీటిని కాచి చల్లార్చి తాగడం.. వేడి వేడి ఆహారాన్ని తినడం, జ్వరం వచ్చిన తర్వాత డాక్టర్‌ను సంప్రదించి సరైన సమయంలో ట్రీట్‌మెంట్ తీసుకోవడం వల్ల మరణాలను అరికట్టవచ్చని చెబుతున్నారు. టైఫాయిడ్ కేసులు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాలను హాట్‌స్పాట్‌లుగా గుర్తించి అక్కడ పారిశుద్ధ్య చర్యలను పూర్తిగా చేపట్టాలని సూచిస్తున్నారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 3:** రైతుల అవసరాల మేరకు ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తంలో అంశం నిర్ణయించి, , దానికి తగ్గ రైతు అనుభవాలు, పొలాల నుండి ప్రత్యక్షంగా రైతులు వాటిని చూసేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులతో ముఖాముఖి ముచ్చటించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు తమ వ్యవసాయ అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న ప్రయోజనాలను మంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రైతు శివ సమగ్ర వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయం అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఇఫ్కో కంపెనీ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ నానో యూరియా వినియోగం, దాని ప్రయోజనాలు, సరైన వాడక విధానంపై రైతులకు సమగ్రంగా వివరించారు. పీజేటీఎస్ఏయూ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ బాబు , డాక్టర్ అరుణశ్రీ యాసంగి వరిలో వచ్చే పురుగులు, తెగుళ్ల,వాటి సమర్థవంతమైన యాజమాన్యంపై రైతులకు శాస్త్రీయంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా యూరియా యాప్ అమలుపై మంత్రి స్వయంగా రైతులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా, సులభంగా జరుగుతుండటంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా లభ్యత, సమయానికి సరఫరా వంటి అంశాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వారు తెలిపారు. తేనెటీగల పెంపకం చేస్తూ అధిక ఆదాయం సాధిస్తున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెందిన రైతు రామక్రిష్ణని, అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభాలు పొందుతున్న రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు శివని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి వినూత్న వ్యవసాయ విధానాలను మరింత మంది రైతులు అనుసరించేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కంది కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ గోప్యతను అడ్డుకోలేరు

(మొదటి పేజీ తరువాయి)

విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసారు. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసారు. మా దేశ గోప్యతతో మీరు ఆడుకోలేరు. మా డేటాకు సంబంధించి ఒక్క అంకెను పంచుకోవడానికి కూడా మిమ్మల్ని అనుమతించము' అని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు. దేశ చట్టాలను పాటించకపోతే భారతదేశం విడిచి వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీకి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తాజాగా విచారించింది. వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను పంచుకోవడం దోపిడీ అని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దేశంలోని లక్షలాది మంది పేదలు, చదువురాని ప్రజలు ప్రైవసీ పాలసీని అర్థం చేసుకోగలరా అని మెటా ప్రతినిధులను చీఫ్ జస్టిస్ సూటిగా ప్రశ్నించారు .కొన్ని సందర్భాల్లో మెటా పాలసీలు అర్థం చేసుకోవడం తమకే ఇబ్బందిగా మారుతోందని, అలాంటప్పుడు గ్రామీణ భారత దేశ ప్రజలకు ఎలా అర్థం అవుతుందని ప్రశ్నించారు. కాగా, మెటా ఇంజినీరింగ్ బృందం ఇతరుల వాట్సాప్ మెసేజ్‌లను చదవగలదని వాట్సాప్ అంతర్జాతీయ వినియోగదారుల బృందం ఇటీవల అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరికలు మెటాను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే..2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. యూజర్లు వాట్సప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ, దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై జోక్యం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది.

# మేడారం జాతర విజయవంతం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 3:** ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంత మైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాలను కూడా రేవంత్ ప్రభుత్వం విజయవంతం చేస్తుందని అన్నారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. కొంత మంది జాతరతోపాటు ఏర్పాట్లపై విష ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని పేర్కొన్నారు. ఒక దొంగతనం ఘటనపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని వివరించారు. ఒకట్రెండు రోజుల్లో 'తిరుగు జాతర' జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఈ జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని మంత్రి సీతక్క వివరించారు. క్లాస్, మాస్‌తోపాటు ఉన్నత స్థాయి వర్గాల వారు సైతం ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు ఈ మేడారం జాతరకు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. వచ్చే జాతర సమయానికి మేడారం పరిసర ప్రాంతాల్లోని రహదారులను వెడల్పు చేసి.. ట్రాఫిక్ జామ్‌లను నివారిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల కోసం ములుగు జిల్లా పరిధిలో పనులపై అధికారులతో సమీక్షిస్తామని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మేడారం మహాజాతర అత్యంత వైభవంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముగియడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు.

గత జాతరల కంటే మెరుగైన ఏర్పాట్లు చేశామని, అమ్మవార్ల ఆశీస్సులతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేశారని ఆమె కొనియాడారు. ఈ ఏడాది జాతర అంచనాలకు మించి జరిగిందని మంత్రి తెలిపారు. క్లాస్, మాస్ అనే తేడా లేకుండా హైక్లాస్ పీపుల్ కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నాం' అని ఆమె పేర్కొన్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో 'తిరుగు జాతర' నిర్వహణతో ఈ వేడుకలు పూర్తిస్థాయిలో ముగుస్తాయని వెల్లడించారు. జాతర ఏర్పాట్లపై కొంతమంది కావాలనే విష ప్రచారం చేశారని సీతక్క మండిపడ్డారు. ముఖ్యంగా ఒక చిన్న దొంగతనం ఘటనను భూతద్దంలో చూపిస్తూ, జాతర ఏర్పాట్లు విఫలమయ్యాయనే రీతిలో సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, వాస్తవ పరిస్థితులను గమనించిన ప్రతిపక్ష నాయకులు సైతం ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించడం సంతోషకరమని ఆమె అన్నారు. జాతరలో మంత్రి సీతక్క చేసిన నృత్యంపై వచ్చిన వ్యాఖ్యలకు ఆమె దీటుగా సమాధానమిచ్చారు.

# ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

(మొదటి పేజీ తరువాయి)

కూడా మోదీ ఆందోళనలో ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. మోదీజీ భయపడుతున్నారని, నాలుగు నెలలుగా వాణిజ్య ఒప్పందం స్తంభించిందని, కొన్ని కారణాల తప్ప ఏమీ మారలేదని, నిన్న సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారని గాంధీ అన్నారు. నరేంద్ర మోదీపై తీవ్రమైన వత్తిడి ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మోదీ ఇమేజ్‌కు చెందిన బెలూన్ వేల కోట్లతో తయారైందని, అది ఏ క్షణమైనా పేలుతుందని ప్రతిపక్ష నేత అన్నారు. మన ప్రధాని అమెరికా వత్తిడికి తలొగ్గారని, భారత దేశ ప్రజలు దీని గురించి ఆలోచించాలని, భారతీయ రైతులు ఆ డీల్ గురించి ఆలోచించాలని, మీ శ్రమ, రక్తం, చమటను మోదీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. కేవలం రైతులే కాదు. యావత్ దేశాన్ని అమ్మేశారని, అందుకే తనను సభలో మాట్లాడనివ్వడం లేదని రాహుల్ అన్నారునాలుగు నెలలుగా నిలిచిపోయిన భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంత అకస్మాత్తుగా సంతకాలు జరగడంపై రాహుల్ గాంధీ పలు ప్రశ్నలు గుప్పించారు. ఈ డీల్ వివరాలు కేంద్రం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ట్రంప్ ఒత్తిడితోనే మోదీ ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారని, దేశాన్ని అమ్మకానికి పెట్టారని, తమ ఇమేజ్ ఎక్కడ దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ వణుకుతున్నారు. భారత్-అమెరికా ట్రేడ్ డీల్ నాలుగు నెలలుగా నిలిచిపోయింది. దానిపై సోమవారం రాత్రి నరేంద్ర మోదీ సంతకం చేశారు. ఆయనపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. నరేంద్ర మోదీ ఇమేజ్ దెబ్బతినవచ్చు. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నేతను మాట్లాడనీయక పోవడం ఇదే మొదటిసారి. ట్రేడ్ డీల్ విషయంలో రాజీపడ్డారు. దేశాన్ని అమ్మేశారు. ఇంతవరకూ మలచుకుంటూ వస్తున్న తన ఇమేజ్ ఇప్పుడు దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారు' అని రాహుల్ విమర్శించారు. మోదీ భయపడడానికి కారణాలను రాహుల్ వివరిస్తూ.. 'అదానీపై అమెరికాలో కేసు ఉంది. నిజానికి ఇది మోదీపై కేసు. ఎప్‌స్టీన్ ్÷ల్స్‌లో చాలా విషయాలున్నాయి. దానిని అమెరికా ఇప్పటికీ విడుదల చేయలేదు. ఆ ఒత్తిడి కూడా ఉంది. ఒత్తిడికి కారణమవుతున్న రెండు పాయింట్లు ఇవే. దేశం దీనిని అర్థం చేసుకోవాలి' అని అన్నారు.

# సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఆ పథకానికి బడ్జెట్ లో 9శాతం అధిక నిధులు కేటాయించారని చెప్పారు. వస్త్ర ఉత్పత్తి పరిశ్రమలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. ప్రతి జిల్లాకూ బాలికల వసతి గృహం రాబోతున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30లక్షల ఇళ్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందన్నారు. మేడారం జాతరకు కేంద్రం 3.70 కోట్లు కేటాయించిందన్నారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చుకుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి కేటీఆర్ పోస్టు చేశారు.మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు. 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయమని హెచ్చరించారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అడ్డదారిలో రేవంత్ గద్దె ఎక్కారన్నారు. ఇప్పుడు అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి సీఎం ఫోటోలకు ఫోజు కొట్టారన్నారు. ఆ తర్వాత మొత్తానికే చేతులెత్తేయడంతో తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని మాజీ మంత్రి విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును తెలంగాణ సమాజం నిత్యం గమనిస్తోందని మాజీ మంత్రి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు సీఎం ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని విమర్శించారు. సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని వ్యాఖ్యలు చేశారు.

# బడ్జెట్‌లో దక్కాల్సిన నిధులపై కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

రామకృష్ణా రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రాయోజిత పథకాల నుండి అత్యధిక నిధులు పొందేలా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సి.ఎస్.ఎస్ క్రింద ఐదు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ లో ప్రతి పాదించిందని, దీనిలో భాగంగా 15 శాతం జనాభా ఉన్న తెలంగాణాకు కనీసం రూ. 25 వేలకోట్లు రావాల్సి ఉందని స్పష్టం చేసారు. ఈ కేంద్ర బడ్జెట్ లో ఫార్మా, రంగ అభివృద్ధి, సెమి కండక్టర్ తయారీ, వ్యవసాయ రంగంలో పలు అంశాల అభివృద్ధికి ప్రాధాన్యత నిచ్చారని, ఈదిశగా తగు చర్యలు తీసుకోవాలని సి.ఎస్ సూచించారు. ఖమ్మం, వరంగల్ కరీంనగర్ జిల్లాను కలుపుతూ టెంపుల్ కారిడార్ అభివృద్ధికి అవకాశం అందని, దీనిలో భాగంగా వరంగల్ లో మామునూరు ఎయిర్ పోర్ట్ కూడా వస్తున్నందున ఈ జిల్లాల్లో టూరిజం, పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధి కి గణనీయమైన అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రానికి మరో పది వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉందని ఈ విషయంలో సంబంధిత శాఖల కార్యదర్శులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. 16 ఆర్థిక కమిషన్ లోభాగంగా 2011 జనాభా ప్రాతిపదికపై నిధుల మంజూరు ఉంటుందని, దీనితో పాటు డెమొగ్రాఫిక్ ఏరియా, పథకాల అమలు సామర్థ్యం, నిధుల వినియోగం లాంటి ప్రాతిపదికలపై కూడా నిధుల కేటాయింపు ఉంటుందని వివరించారు. ప్రధానంగా అభివృద్ధి ఆధారిత ఇండికేటర్ల ప్రాతిపదిక ప్రకారం నిధుల కేటాయింపుకు ప్రాధాన్య నిచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సి.వీ. ఆనంద్, వికాస్ రాజ్, సంజయ్ కుమార్, జయేష్ రంజన్, సవ్య సాచి ఘోష్, అహ్మద్ నదీమ్, ముఖ్య కార్యదర్శులు సందీప్ సుల్తానియా, తదితరులు, పాల్గొన్నారు.

# అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయండి: బండి

**తొలి అక్షరం/కరీంనగర్,ఫిబ్రవరి 3:** మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ శ్రేణులు కష్టపడి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.'నేను కేసీఆర్‌ని గజగజ వణికించా. నా తలకాయను కేసీఆర్.. ఆరు ముక్కలు చేస్తానని గతంలో అన్నారు. ఆయన సంగతి తేల్చేందుకు ఫామ్‌హౌస్‌కు వస్తానని చెప్పా. ఫామ్‌హౌస్‌లో ఉన్న కేసీఆర్‌ను బజార్‌కు లాక్కొచ్చా. కేసీఆర్ మెడలు వంచింది నేనే. నేను ఎవరికీ భయపడను. గడీల నుంచి కేసీఆర్‌ను నేనే బయటకు తీసుకువచ్చా' అని బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్ చేశారు.

# సుబాబుల్ లోడు వస్తుందంటే ప్రయాణికులకు దడ

**• మాకు ఎదురొచ్చే అధికారులు లేరు మా వ్యాపారానికి తిరిగే లేదు ......దళారులు • ముడుపులకు కక్కుర్తి పడుతున్న ప్రభుత్వ యంత్రాంగా అధికారులు**



**తొలి అక్షరం/ఏన్కూర్ ఫిబ్రవరి 3:** సుబాబుల్ లోడు లారీలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు వివిధ ప్రాంతాల్లోనీ పేపర్ మిల్లులకు సుబాబుల్ లోడు లారీలు ఏన్కూరు మండలం మీదుగా నిత్యం వెళుతూ ఉంటాయి ఖమ్మం జిల్లా మండలంలో గ్రామాల నుండి వచ్చే పలు లారీలు అధిక లోడుతో అతివేగంగా వెళ్తున్నాయి దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు అధిక లోడుతో వెళ్లే వాహనాల వల్ల ద్విచక్ర వాహనదారులు పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు ప్రమాదాలు జరుగుతున్నాయి సుబాబుల్ కర్రలను లారీలో నిర్ణీత ఎత్తు పరిమితి మేరకు, మాత్రమే లోడ్ చేయాలి కానీ వ్యాపారస్తులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు, ఆగి ఉన్న సుబాబుల్ లోడు వాహనాలను ఢీకొని ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇరువైపులా పొడుచుకు వచ్చేలా ఉండే కర్రలు తగిలి పాదాచారులు గాయాల పాలైన సంఘటనలు ఉన్నాయి లోడుతో వెళ్లే లారీలు మోటార్ వాహన చట్టనిబంధనలు పాటించడం లేదనే విమర్శలు ఉన్నాయి మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ఇరుకుగా ఉండటం వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు సుబాబుల్ కర్ర లోడుతో వస్తున్న లారీలకు విద్యుత్ తీగలు తగలకుండా వ్యాపారులు కొంతమంది పొరుగు రాష్ట్ర యువకులను ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టకుండా ఉపయోగించుకుంటున్నారు దాంతో వారు విద్యుత్ ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కర్రలను నిబంధనలకు మించి లోడు చేసి సరిగ్గా కట్టకపోవడం వల్ల తరచూ రోడ్లపై పడుతూ ప్రజలకు ప్రయాణికులకు ప్రమాదకరంగా మారుతున్నాయిఇప్పటికైనా రోడ్డు రవాణా శాఖ అధికారులు పోలీసు శాఖ అధికారులు స్పందించి సుబాబుల్ లోడు వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

# పార్కుల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



**తొలి అక్షరం /మేడిపల్లి/ ఫిబ్రవరి 3 :** గాంధీనగర్ డివిజన్ పరిధిలోని పార్కుల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ పావని వినయ్ అన్నారు. డివిజన్ లోని పార్కుల సుందరీకరణ, అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిన పావని మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి డివిజన్ లోనీ పలు పార్కులను పరిశీలించారు. అందులో భాగంగా పీపుల్స్ పార్క్ కొరకు రూ: 5.50 లక్షలు, జనతా పార్క్ రూ:2 లక్షల నిధులు మంజూరు చేయించామని వెంటనే కావలిసిన అభివృద్ధి పనులను మొదలు చేయాలని అధికారులకు సూచించారు. వీటితో పాటు అశోక్ నగర్ లోని శేషా పార్క్ లో నిలిచిపోయిన పెండింగ్ పనులను ప్రారంభించి త్వరతగతిన ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు నవీన్ కుమార్, సీనియర్ నాయకులు గోపాల్, శ్రీకాంత్, దామోదర్,నర్సింగ్ రావు,సత్తి రెడ్డి ,వాణి శాస్త్రి, సురేష్ రాజు,ఆనంద్ రావు,డేవిడ్,ప్రశాంత్, కుమార్,ఆంజనేయులు, రామకృష్ణ,సుబ్బారావు,రవీందర్ గుప్తా,కృష్ణ చారి, పాల్గొన్నారు.

# మరిపెడ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ నుండి బి ఫామ్ దక్కించుకున్న అభ్యర్థులు

**బీఫాంలు అందజేసిన మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ రాకేష్ రెడ్డి గుడిపూడి నవీన్ రావ్**

**ఉత్కంఠ పోరులో 15 వార్డులలో గెలిచేవారూ ఎందరో అని ఆసక్తిగా చూస్తున్న ఓటర్లు**

**మరిపెడ మున్సిపాలిటీ చైర్మన్ మాదే అంటూ ధీమా వ్యక్తం చేస్తున్న గులాబీ సైనికులు**



**తొలి అక్షరం/మరిపెడ ఫిబ్రవరి 3:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ పార్టీ ఆయా వార్డులలో నుంచి పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించి, అభ్యర్థులకు దీ- ఫారం లను జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్ రావు ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గులాబీ జెండా ఎగరేసేందుకు అందరూ సమిష్టిగా పనిచేయాలని పార్టీ కార్యకర్తలకు నాయకులకు యువతకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో వివిధ స్థాయి మండల నాయకులు పాల్గొన్నారు టికెట్ దక్కించుకున్న అభ్యర్థులు వీరే **బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు** 1. వ వార్డు బరిలో లునావత్ రవి 2. -వ వార్డ్ బరిలో బానోత్ భద్రమ్మ శ్రీను 3. -వ వార్డ్ బరిలో బానోత్ కిషన్ 4. -వ బరిలో బల్లెం సురేష్ 5. -వ వార్డ్ బరిలో బోడ భాస్కర్ 6. -వ వార్డ్ బరిలో జాటోత్ కౌసల్య గణేష్ 7. -వ వార్డ్ బరిలో గుగులోత్ శోభారాణి 8. వ వార్డు బరిలో-బానోత్ శిరీష నరేష్ 9. -వ వార్డ్ బరిలో గూగులోత్ గోరి రవి 10. -వ వార్డ్ బరిలో బాదావత్ బేబీ శ్రీ రవి 11. -వ వార్డ్ బరిలో లావుడియా సత్యవతి యుగంధర్12. -వ వార్డ్ బరిలో భయ్యా భిక్షం 13. -వ వార్డ్ బరిలో గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి 14. -వ వార్డ్ బరిలో శ్రీరాముల రాములు 15. -వ వార్డ్ బరిలో జాటోత్ బాలాజీ అందరూ కష్టపడి పనిచేసి అధికార పార్టీ కంటే ఎక్కువ వార్డులు గెలిచీ బిఆర్ఎస్ పత్తి చైర్మన్ పదవి కైవసం చేసుకుంటుంది అని అన్నారు కాబట్టి కార్యకర్తలు నాయకులు ఈ నాలుగు వారం రోజులు కష్టపడి పనిచేసే మన పార్టీ సత్తా ఏంటో చూపియ్యాలని గుడిపూడి నవీన్ రావు పిలుపునిచ్చారు.


# నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

**• ఈనెల 12వ తారీఖున దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపు**



**తొలి అక్షరం/ఏన్కూర్ ఫిబ్రవరి 3:** 12వ తారీఖున జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఏన్కూర్ మండలంలోని ఆశా కార్మికులంతా పాల్గొంటున్నట్టు ఆశ వర్కర్స్ యూనియన్ ఏన్కూరు మండలం కమిటీ ఈరోజు ప్రభుత్వ వైద్య అధికారి గారికి సమ్మె నోటీసులు అందించడం జరిగింది అనంతరం సిఐటియు ఏన్కూర్ మండల కార్యదర్శి ఏర్పుల రాములు మాట్లాడారు ఈ దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్నటువంటి హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిందని దానివల్ల కార్మికుల హక్కులు కాల రాయపడుతున్నాయని ఆయన ఆయన అన్నారు ఈ నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై వ్యవసాయ కార్మికులు అసంఘటితనంగా కార్మికులు రైతులు ఈ దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు ఈ దేశ సంపదను నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకు కట్టబెడుతుందని నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో తేటతెల్లమైందని ఆయన అన్నారు కార్మికులంతా ఐక్యమై ఈ లేబర్ కోడ్లు రద్దు కోసం సమ్మెలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో రజిత రజిని లక్ష్మీ నాగమణి తదితరులు పాల్గొన్నారు

# 15 లక్షల పాలసీ చెక్కు పంపిణీ



**తొలి అక్షరం/మిర్యాలగూడ ఫిబ్రవరి03:** వేములపల్లి.: మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన షేక్ జులేకా బి కి పోస్టల్ డిపార్ట్మెంట్ సూర్యాపేట డివిజన్ ఎస్పీ సంతోష్ 15 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పాలసీ చెక్కును మంగళవారం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లో నీవా భూపా ను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అన్నారు ఎవరికైనా ప్రమాదం జరిగితే నీవా భూఫా వారి ఆక్సిడెంట్ పాలసీ ఆ కుటుంబాన్ని ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిపిబి మేనేజర్ రాజేష్ వేములపల్లి సర్పంచ్ సందీప్ కుమార్, శెట్టి పాలెం సర్పంచ్ పెద్దపంగ సైదులు, ఉపసర్పంచి కంచర్ల సురేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ఎం ఏ మతిన్ పుట్టల రవి వరుణ్, పుట్టల రేవంత్ కుమార్, పెదపంగ ప్రసన్న కుమార్ సురేష్ కాజా తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభ్యర్థులకు బీ ఫాంలు అందజేత




**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 3:** చిట్యాల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బీ ఫాంలను అందజేసిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ ఇంచార్జి చిరుమర్తి లింగయ్య ఒకవట వార్డు అభ్యర్థిగా రుద్రవరం యాదయ్య, రెండవ వార్డు అభ్యర్థిగా షేక్ షబానా అజీమ్, మూడో వార్డు అభ్యర్థిగా శేపూరి జయమ్మ రవీందర్, నాలుగో వార్డు అభ్యర్థిగా నలావత్ కృష్ణ నాయక్, ఐదో వార్డు అభ్యర్థిగా దయ్యాల సమత శ్రీకాంత్, ఆరో వార్డు అభ్యర్థిగా జడల సంతోషి ఆదిమల్లయ్య, ఏడో వార్డు అభ్యర్థిగా కూరెళ్ల జ్యోతి లింగస్వామి, ఎనిమిదో వార్డు అభ్యర్థిగా కందాటి రమేష్ రెడ్డి, తొమ్మిదో వార్డు అభ్యర్థిగా ఆగు అశోక్, పదో వార్డు అభ్యర్థిగా నిమ్మనగోటి శ్రీనివాసులు, పదకొండో వార్డు అభ్యర్థిగా మారగోని తేజస్విని మరియు పన్నెండో వార్డు అభ్యర్థిగా మెండే సుజాత సైదులు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ వారికి బీఫాంలను ఆయన అందజేశారు..

# అంబులెన్స్‌కి దారి కష్టమా..?



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 3:**

రామన్నపేట నుండి అమ్మనబోలు వెళ్లే దారి దుబ్బాక మునిపంపుల పల్లివాడ ఎన్నారం తదితర గ్రామాలకు వెళ్లే రహదారి ఈ రహదారి దారుణంగా గుంటలతో నిండి ఉంది కనీసం అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వెళ్లడానికి చాలా ఇబ్బందికరంగా ఉంది రోడ్డు పరిస్థితి సమస్యను పరిష్కరించాలి అని గ్రామస్తులు కోరుకుంటున్నారుబి ఎస్ పి మండల అధ్యక్షుడు నకిరేకంటి నరేష్

# జయహో ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**• జయహో ఫౌండర్ అక్కినపల్లి సతీష్ కుమార్**




**తొలి అక్షరం/పర్వతగిరి ఫిబ్రవరి 3:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కొంకపాక, గుంటూరు పల్లి, చింత నెక్కొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జయహో ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుంటూరుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి అల్లందాసు బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు అక్కినపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ తాము గత 8 సంవత్సరాలుగా మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదివే 10వ,తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పిఆర్టియు మండలాధ్యక్షుడు మరియు ఫౌండేషన్ సభ్యుడు భూక్యా రాములు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, లింగమూర్తి, రాజు ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు మరియు విద్యార్థిని, విద్యార్థులు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేసిన చెరువు ముందు తండా గ్రామ సర్పంచ్ కున్సోత్ మంగమ్మ- శ్రీను నాయక్

**• ఉప సర్పంచ్ మూడు మంగమ్మ,-రాజేందర్..**



**తొలి అక్షరం/ నెక్కొండ ఫిబ్రవరి 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చెరువు ముందు తండా గ్రామానికి చెందిన మూడు చంద్రు నాయక్ చెరువు ముందరి తండ గ్రామం లోనీ మర్లబడ తండ కీ చెందిన మూడు చంద్రు నాయక్ కి 52,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేసిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కున్సోత్ మంగమ్మ- శ్రీనునాయక్, ఉప సర్పంచ్ మూడు మంగమ్మ -రాజేందర్, గూగులోతు శ్రీను ,మూడు అక్య& చిన్నకోర్పోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగపురి చంద్రమౌళి గౌడ్, చింతల వేణుగోపాల్ గౌడ్, కొండపల్లి వెంకట్ రెడ్డి,బోల్లం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# 5న ఉపాధ్యాయ సంఘాల ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**తొలి అక్షరం/ఖమ్మం ఫిబ్రవరి 3 :** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏఐజెసిటిఓ ఆల్ ఇండియా జాక్ ఆధ్వర్యంలో ఈ నెల 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దేశంలోని ఉపాధ్యాయ సంఘాలు చేయనున్న ధర్నా వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఖమ్మంలోని పిఆర్‌టియు కార్యాలయంలో ఈ పోస్టర్‌ను ఏఐఎఫ్‌టిఓ జాతీయ ఉపాధ్యక్షులు చిత్తలూరు ప్రసాద్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు, మాజీ అధ్యక్షులు వై వి, నాయకులు రాయల నరసింహారావు, తాళ్లూరు చంద్రశేఖర్, లింగం సతీష్, గుర్రం కేశవరావు, రమణ పాల్గొన్నారు.

## జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న పూస బాల కిషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 3:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పంది రాజు జన్మదిన సందర్భంగా నార్కట్ పల్లి వివేరా హోటల్ లో నిర్వహించిన సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకిషన్ ఈ కార్యక్రమంలో 2.3. వార్డ్ మెంబర్స్ సింగనబోయిన బాలరాజు రాధారపు మహేష్ మాజీ ఉప సర్పంచ్ గర్దాసు సురేష్ పెద్ద గోని వెంకటేశం వెలకుర్తి నరసింహ చారి పబ్బు రమేష్ పంగ స్వామి పలుగుల మల్లేష్ గార్ధసు వేణు పబ్బు మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు

## షబ్బీ బరాత్ సందర్భంగా రామన్నపేట కబ్రా సాన్ పరిసరాలు శుభ్రం

**- రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ**



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 3:** షబ్బీ బరాత్ సందర్భంగారామన్నపేట కబ్రాసాన్ పరిసరాలు శుభ్రం చేస్తున్న రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ఉప సర్పంచ్ మోటి రమేష్ వార్డు సభ్యులు మోటే మహేష్ బండ లింగస్వామి మొహమ్మద్ వాహిద్ మొహమ్మద్ అక్రం మొహమ్మద్ నాసర్ మొహమ్మద్ అజార్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా విశ్వబ్రాహ్మణ /విశ్వకర్మ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**తొలి అక్షరం/పర్వతగిరి ఫిబ్రవరి 3:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ గ్రామం విశ్వబ్రాహ్మణ /విశ్వకర్మ సంఘ భవనంలో జిల్లా విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బండ్లోజు నరసింహచారి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులంతా ఏకమై, రాజకీయ చైతన్యంతో రానున్న రోజుల్లో అన్ని ఎలక్షన్లలో పాల్గొని రాజకీయ పదవులకు పోటీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి సతీష్ కుమార్, కోశాధికారి సదాశివుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధర్నోజు దేవేందర్, రామ్మోహన చారి, గ్రామ కమిటీ అధ్యక్షులు మియాపూరపు గురు బ్రహ్మచారి, శ్రీనివాస్, అక్కెనపల్లి ఆనందచారి, తౌడోజు రమేష్, తౌడోజు సాంబయ్య, రవీందర్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణి

**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 3:**

సాక్షి యాజమాన్యం వై,ఎస్,జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణా లో ఎస్ ఎస్ సీ విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్న.స్టడీ మెటీరియల్ ని స్థానిక ప్రభుత్వపాఠశాల లో లిసర్పంచ్ గర్దాస్ విక్రమ్ చేతుల మీదుగా విద్యార్థులకు అందచేసిన సాక్షి దినపత్రిక విలేకరి కనతాల శ్రీధర్ రెడ్డి ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు పాల్గొన్నారు.




# మీలో ఒకడిగా వస్తున్న నన్ను ఆశీర్వదించి గెలిపించండి

- నాపై నమ్మకంతో బి ఫామ్ ఇచ్చిన అధిష్టానానికి కృతజ్ఞతలు
- 13వ వార్డు నుండి బీఫామ్ అందుకున్న గంటల సుజాత మైహిపాల్ రెడ్డి
- యువత మొత్తం మా వెంటే గెలుపు పక్క బిఆర్ఎస్ దే అంటూ ధీమా



**మరిపెడ తొలి అక్షరం ఫిబ్రవరి 3:** మరిపెడ మున్సిపాలిటీ లో ఉన్నటువంటి 15 వార్డులలో డి అంటే డి అనే విధంగా అభ్యర్థుల ఎంపిక లో కసరత్తు లు జరిగాయి అనంతరం బి ఆర్ఎస్ పార్టీ మరిపెడ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ రాకేష్ రెడ్డి మరియు మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆధ్వర్యంలో అభ్యర్థులను ఖరారు చేసి బీఫాంలో అందించడం జరిగింది. దీనిలో 13వ వార్డ్ కౌన్సిలర్ గా ఎవరు ఉంటారు అనే ఉత్కంఠకి తెర పడింది పార్టీలో కష్టపడి పనిచేసిన గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి కి ఆ అదృష్టం వరించింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచే మాదే బిఆర్ఎస్ పార్టీనే ఈ వార్డులో గెలుస్తుంది అంటు దిమా వ్యక్తం చేశారు 13వ వార్డు మొత్తం వన్ సైడ్ గా ఎవరు ఊహించని విధంగా భారీ మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుంది అన్నారు మీ ఇంటి బిడ్డగా చెప్తున్న ప్రజా సమస్యలపై పోరాడతా వార్డుని అన్ని వార్డుల కంటే ఎక్కువగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా అన్నారు

# మీ ఇంటి బిడ్డగా వస్తున్న నన్ను ఆశీర్వదించి గెలిపించండి

- నాపై నమ్మకంతో బి ఫామ్ ఇచ్చిన అధిష్టానానికి కృతజ్ఞతలు
- 5వ వార్డు కౌన్సిలర్గా బిఆర్ఎస్ పార్టీ నుండి బీఫామ్ అందుకున్న బోడ భాస్కర్
- గెలుపు బిఆర్ఎస్దే వార్ వన్ సైడే అంటున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు




**మరిపెడ తొలి అక్షరం ఫిబ్రవరి 3:** మరిపెడ మున్సిపాలిటీ లో ఉన్నటువంటి 15 వార్డులలో డి అంటే డి అనే విధంగా అభ్యర్థుల ఎంపిక లో కసరత్తు లు జరిగాయి అనంతరం బి ఆర్ఎస్ పార్టీ మరిపెడ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ రాకేష్ రెడ్డి మరియు మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆధ్వర్యంలో అభ్యర్థులను ఖరారు చేసి బీఫాంలు అందించడం జరిగింది. దీనిలో ఐదవ వార్డ్ కౌన్సిలర్ గా ఎవరు ఉంటారు అనే ఉత్కంఠకి తెర పడింది పార్టీలో కష్టపడి పనిచేసిన బోడ భాస్కర్ కి ఆ అదృష్టం వరించింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అవకాశం ఇచ్చిన పెద్దలకి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు కచ్చితంగా 5వ వార్డును గెలిచి అధిష్టానానికి కానుకగా ఇస్తా అన్నారు వార్డు మొత్తం వన్ సైడ్ గా ఎవరు ఊహించని విధంగా భారీ మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుంది అన్నారు మీ ఇంటి బిడ్డగా చెప్తున్న ప్రజా సమస్యలపై పోరాడతా వార్డుని అన్ని వార్డుల కంటే ఎక్కువగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా అన్నారు

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి వివాహ వార్షికోత్సవం సందర్భంగా

**- నవత ఆటో యూనియన్ మండల అధ్యక్షులు మోడెం సురేష్ ఆధ్వర్యంలో**

**- మండల కేంద్రంలో మొక్క నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య.**





**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 3:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఆటో స్టాండ్ వద్దనర్సంపేట శాసనసభ్యులు శ్రీమతి శాలిని రెడ్డి – దొంతి మాధవరెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా నెక్కొండ నవత ఆటో యూనియన్ మండల అధ్యక్షులు మోడం సురేష్ ఆధ్వర్యంలో వారిచే వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కానుగ మొక్కను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు మోడం సురేష్ మాట్లాడుతూ కాలుష్యం నివారించడానికి కొన్ని సంవత్సరముల నుండి పర్యావరణం పరిరక్షణ కొరకు పాటుపడుతూ మొక్కలను నాటడం చెట్లను పెంచడం నెక్కొండ పట్టణంలో పచ్చదనం చేయడం ముందు తరాలకు ఉపయోగపడడానికి ఇతని సేవ గొప్ప విషయమని, మెచ్చుకొని శాలువతో సత్కరించి సమ్మయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు నెంబర్ మేరుగు విజయ్,ఆటో డ్రైవర్లు ఒగ్గుల ప్రభాకర్, ఈదునూరి రామచందర్, బానోత్ బద్రు నాయక్,ఉల్లేరావు ప్రభాకర్,మంద వేణు, బానోత్ హరి, మందుల కవిరాజు, సౌరపు దేవేందర్, పులిపాటి రాజు, ఓన్నాల సతీష్,ఉల్లేరావ్ సుమన్ పెండ్యాల రాజు,ఓన్నాల సతీష్,పొదిల కుమారస్వామి తదితరులు పాల్గొని అందరూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి– శాలిని రెడ్డి వారికి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతిరాలు కుటుంబానికి ఆర్థికసహాయం అందచేసిన యువనాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 3:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన శివగల్ల నర్సమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న యువ నాయకులు నరసమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్ 5000/–రూపాయల ఆర్థికసహాయం అందచేశారు. ఈ కార్యక్రమం లోఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,వార్డ్ మెంబెర్ లు పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు,మాజీ సర్పంచ్ కాటపల్లి యాదయ్య, మందడి సాగర్ రెడ్డి,రాస వెంకటేశం, సింగణబోయిన జంగయ్య, సింగణబోయిన సత్యనారాయణ, గోళ్లేపల్లి యాదయ్య, చిన్నపాక సురేష్,కొంగరి నర్సింహా, రాధారపు మల్లేష్, గర్ధాస్ కరుణాకర్,ఈర్లపల్లి మల్లయ్య, ఈర్లపల్లి రమేష్, మంటి లింగస్వామి, బోనగిరి మధు,వెలిమినేటి నరేష్, శివగల్ల జ్ఞానేశ్వర్, గర్ధాస్ మధు, గర్ధాస్ శ్రీకాంత్,రాజన్నగారి మురళి, సింగణబోయిన మల్లేష్, గండు స్వామి,పుట్టల సాయికుమార్,మంటి స్వామి, మంటి బాబు, తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసిన నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఎంపీడీవో యాసం లావణ్య





**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో స్థానిక నెక్కొండ విద్యోదయ హై స్కూల్ లో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలకు హాజరై కబడ్డీ కోకో వాలీబాల్ గేమ్స్ క్రీడోచ్చవాలానుప్రారంభించి,క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసిన నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ఎంపీడీవో యాసం లావణ్య, విద్యోదయ హై స్కూల్ కరస్పాండెంట్ చల్లా నాగార్జున రెడ్డి, వివిధ పాఠశాలల నుండి వచ్చిన క్రీడాకారులు విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీరా మంగ్యా నాయక్ తండా గ్రామ పంచాయతీలో 3బోర్ పంపుల నిర్మాణం

- అజ్మీర మంగ్యా నాయక్ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ శివలాల్ నాయక్



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అజ్మీర మంగ్య నాయక్ తండ గ్రామపంచాయతీలో మూడు బోర్ పంపులను నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాధవరెడ్డి వారి వద్ద నుండి తండాలో నీటి సమస్యను లేకుండా చేస్తానని, ఎన్నికలలో మాట ఇచ్చిన ప్రకారం తండాలలో గెలుపు,ఓటములనేది సహజం అయినా నన్ను నమ్మి నాకు ఈన్ని ఓట్లు ఇచ్చినటువంటి గ్రామ ప్రజలకు ముందు వాళ్ల నీటి సమస్యను పరిష్కరించి తన వంతు సహాయ సహకారం చేస్తున్నారు. ఈ పనిలో మనకు మండల పిసిసి మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షులు బ అశోక్ గార్ల సహకారంతో అజ్మీర మంగ్య నాయక్ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోతు శివలాల్ నాయక్ బోర్ పంపులను వెయ్యడం జరుగుతుంది. ఇందులో వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పార్టీ కార్యకర్తలు గ్రామ యువత పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేయడం జరిగింది.సోషల్ మీడియా కన్వీనర్ బాధవత్ నితిన్ నాయక్ పాల్గొన్నారు.

## నర్సంపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల బి ఫామ్‌లు: టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**తొలి అక్షరం/ నెక్కొండ ఫిబ్రవరి 3:** వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపల్ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల బి ఫారం లు అందిస్తున్న పిసిసి మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఎంపీపీ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో సీఎం కప్ పాఠశాల స్థాయిలో క్రీడోత్సవాలు

- విద్యోదయ పాఠశాల కరస్పాండెంట్ చల్లా నాగార్జున్ రెడ్డి






**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సీఎం కప్ ప్రోగ్రాంలో భాగంగా నెక్కొండ మండలంలోని విద్యోదయ హైస్కూల్లో క్రీడలు నిర్వహించడం జరిగింది .పాఠశాల స్థాయి లోని వివిధ క్రీడాంశాల్లో మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి లావణ్య, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులలో ఉన్న క్రీడ నైపుణ్యాలను వెలికి తీయడం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటుచేసిన సీఎం కప్పు క్రిడోత్సవాల్లో భాగంగా కాంప్లెక్స్ స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను మండల స్థాయిలో క్రీడలు నిర్వహించి వారిని జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుంది.ఈ క్రీడల ద్వారా పిల్లలలో మానసిక ఉత్సాహాన్ని పెంపొందించడం కోసం ముఖ్యమంత్రి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాదికారి రవి కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్, ఎమ్మార్వో రాజకుమార్, అన్ని పాఠశాల పిఈటిలు విద్యోదయ హై స్కూల్ కరస్పాండెంట్ చల్లా నాగార్జున్ రెడ్డి, క్రాంతి హై స్కూల్ చంద్రుగొండ ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్ ఆదేశాల మేరకు క్రాంతి హై స్కూల్ నుండి పి, సుమన్ సర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గుడికి విరాళంగా లక్ష రూపాయలు

- అజ్మీర మంగ్యా నాయక్ తండ సర్పంచ్ మాలోత్ వెంకట్ నాయక్







**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని శ్రీ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణంలో భాగంగా నిర్మాణం కోసం అజ్మీర మంగ్య తండా సర్పంచ్ మాలోత్ వెంకట్ నాయక్ ఒక్క లక్ష రూపాయలు విరాళం అందించడం జరిగింది. ఈ సందర్భంగా అజ్మీర మంగ్యా నాయక్ తండ సర్పంచ్ మాలోత్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ లంబాడిల కుల దైవం నేటి తరానికి లంబాడి సంస్కృతి సంప్రదాయాలను మరి దైవభక్తిని సాగించేటట్లు గుడి నిర్మాణాన్ని అంగరంగ వైభవంగా కొనసాగించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సపవట్ మురళీ, బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు భూక్యా రవి , బి ఆర్ ఎస్ నాయకులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్ తండా వాసులు గ్రామస్థుల ఆధ్వర్యంలో విరాళాన్ని ఇవ్వడం జరిగింది.

# ఎన్నికలలో గాంగ్య తండాకు ఇచ్చిన మాట ప్రకారం సౌండ్ బాక్స్‌ల బహుకరణ

- చెరువు ముందు తండా గ్రామ సర్పంచ్ కునుసోత్ మంగమ్మ -శ్రీనివాస్

**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చెరువు ముందరి తండా గ్రామపంచాయతీ కి చెందిన గంగ్యా తండాకు చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ- శ్రీను ఇచ్చిన హామీ మేరకు 70,000 రూపాయలతో కోత్త సౌండ్ బాక్సు ఇప్పియడం జరిగింది. ఇచ్చిన డీజే బాక్సులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఉమ్మడి చిన్నకోర్పోల్ గ్రామ సర్పంచ్లు చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కున్సోత్ మంగమ్మ- శ్రీను నాయక్ & ఉప సర్పంచ్ మూడు మంగమ్మ-రాజేందర్, చిన్నకోర్పోల్ గ్రామ సర్పంచ్ బానోతు అనిత- భద్రు నాయక్& ఉప సర్పంచ్ తోగరు వెంకన్న & చిన్నకోర్పోల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తోగరు వెంకటేష్ & అయ్యగారు పానుగంటి రామ కృష్ణ చార్యులు తండా ప్రజలు పాల్గొని, సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియడం జరిగింది. భాగంగా బానొత్ రవీందర్ ,విజేందర్, సురేష్, రమేష్, నరేష్ అంగోత్ ప్రవీణ్,విక్రమ్, మూడు రాంబాబు & తండ పెద్దలు, మహిళలు, పిల్లలు ఉన్నారు.




# ఒకసారి బీజేపీకి అవకాశం ఇవ్వండి...అభివృద్ధి చేసి చూపిస్తాం

**కేంద్ర ప్రభుత్వ నిధులతోనే షాద్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి**

**ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన గత ప్రభుత్వాలు**

**15 వార్డ్ కౌన్సిలర్‌గా " మీ ముందుకువస్తున్న పి. రాజేశ్వరిని ఆదరించండి**

**వార్డ్ ఇంచార్జ్,బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి02:** షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఈ రోజు బీజేపీ పార్టీ బలపర్చిన 15 వ వార్డ్ కౌన్సిలర్ పి. రాజేశ్వరికి మద్దతుగా స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన వార్డ్ ఇంచార్జ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్.హైదరాబాద్ కూత వేటు దూరంలో ఉన్న షాద్ నగర్ మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని అందినకాడికి దోచుకుంది, ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చడం లో విఫలమయ్యారు. షాద్ నగర్ పట్టణంలో ఎన్నో రోజులుగా పేరుకు పోయిన సమస్యలు పరిష్కరించడంలో ఈ రెండు పార్టీలు స్వార్థ రాజకీయాల కోసం ప్రజలను పక్కదోవ పట్టించే కార్యక్రమాలే చేస్తున్నారు తప్పిస్తే అభివృద్ధి కార్యక్రమాల పై దృష్టి సారించడం లేదు.అన్ని పార్టీలని చూశారు అందరికీ అవకాశం ఇచ్చారు ఈ సారి బీజేపీ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి.... అభివృద్ధి అంటే ఏంటో చేసి నిరూపిస్తాము. కాబట్టి 15వ వార్డ్ లో బీజేపీ అభ్యర్థి పి రాజేశ్వరి ని ఆదరించండి, స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించి వార్డ్ అభివృద్ధి కి కృషి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవి కుమార్ గౌడ్,వెంకటయ్య,రాజేష్,నరేష్, పాల్గొన్నారు.

# ఈనెల 12న సార్వత్రిక సమ్మె కార్మికుల ప్రతిఘటనకు పిలుపు

**లేబర్ కోడ్లు కార్మికుల గొంతు నులిమే చట్టాలు**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. రాజు ఘాటైన హెచ్చరిక**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 02:** దేశ సంపదను సృష్టించే కార్మికులపై మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం చట్టబద్ధమైన దోపిడీకి తెరలేపిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. రాజు మండిపడ్డారు. కార్మికుల రక్తం, చెమటను పీల్చే ఉద్దేశంతోనే లేబర్ కోడ్లను తీసుకువచ్చారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.కార్మికుల ఉద్యోగ భద్రతను పూర్తిగా నిర్వీర్యం చేసి, యజమానుల ఇష్టారాజ్యానికి అధికార ముద్ర వేయడమే లేబర్ కోడ్ల అసలు లక్ష్యమని స్పష్టం చేశారు. జీతాల పెంపు, పని గంటల పరిమితి, కనీస హక్కుల రక్షణ అన్నింటినీ సమాధి చేసే చట్టాలివని తీవ్ర విమర్శలు గుప్పించారు.ఈనెల 12వ తేదీన లేబర్ కోడ్ల రద్దు కోసం సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను చారిత్రకంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫరూక్‌నగర్ మండలం చించోడు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి స్రవంతికి సమ్మె నోటీసును అందజేశారు.ఆశ వర్కర్లు పోరాటానికి సమరశంఖం పూరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కార్మికులు ప్రాణాలు అర్పించి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే కార్మికుడు భవిష్యత్తుపై హక్కును కోల్పోతాడని, యజమాని దయదాక్షిణ్యాలపై బతకాల్సిన దుస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.ఈ చట్టాలు పెద్ద కార్పొరేట్ శక్తులకు వరంగా, కార్మిక వర్గానికి శాపంగా మారాయని, దీని వల్ల ప్రజల కొనుగోలు శక్తి క్షీణించి దేశ ఆర్థిక వ్యవస్థే కుప్పకూలే ప్రమాదం ఉందని తెలిపారు. రాజకీయ నాయకులు వ్యాపారాలకు కాపలాదారులుగా మారినప్పుడే ఇలాంటి కార్మిక వ్యతిరేక చట్టాలు పుట్టుకొస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.లేబర్ కోడ్లను తక్షణమే వెనక్కి తీసుకునే వరకు కార్మిక ఉద్యమం ఆగదని, అవసరమైతే సమ్మెలను మరింత ఉధృతం చేసి ప్రభుత్వాన్ని మోకరిల్లేలా చేస్తామని రాజు స్పష్టమైన హెచ్చరిక చేశారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికులంతా కదలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ మాట్లాడుతూ...అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాది కార్మికుల జీవితాలపై ప్రభుత్వం బాంబు వేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను చెరిపివేయడం అంటే దేశ చరిత్రను అవమానపరచడమేనని అన్నారు.సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులంతా ఏకమై సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ నాయకులు రమాదేవి, జ్యోతి, సరిత, శారద, మాధవి, పద్మ, మంజుల పాల్గొన్నారు.

# నక్కల వెంకటేష్ గౌడ్‌కు బీఫామ్ అందజేత

**షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల్లో 25వ వార్డు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖరారు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి02:** షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 25వ వార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నక్కల వెంకటేష్ గౌడ్‌కు పార్టీ అధికారిక బీఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ నక్కల వెంకటేష్ గౌడ్‌కు బీఫామ్‌ను అందజేశారు.ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ...పార్టీ అభ్యర్థులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలని ఆకాంక్షించారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.బీఫామ్ అందుకున్న అనంతరం నక్కల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... తనపై పార్టీ పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా 25వ వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేస్తానని తెలిపారు.ప్రజల మద్దతుతో విజయం సాధించి,వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ వాసులకు అందుబాటులో ఉండి కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి సంఘీభావం ప్రకటించారు.

# షాద్‌నగర్ 27వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**మురళి మోహన్‌కు బి-ఫామ్ అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**సేవే అజెండా.. అభివృద్ధే లక్ష్యం అంటున్న మురళి మోహన్ 'అప్పి'**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి02:** షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 27వ వార్డులో తన అభ్యర్థిని అధికారికంగా ప్రకటించింది. పార్టీ తరపున మురళి మోహన్ (అప్పి)కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బి-ఫామ్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ... ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న నాయకులకే కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వార్డులో ప్రజా సమస్యల పరిష్కారంలో మురళి మోహన్ చురుకుగా వ్యవహరించారని, స్థానికంగా మంచి పేరు సంపాదించుకున్నారని చెప్పారు. ప్రజల మద్దతుతో ఆయన విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.అభ్యర్థి మురళి మోహన్ మాట్లాడుతూ... పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు.తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాల వంటి ప్రాథమిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.ప్రతి ఇంటి సమస్యను తెలుసుకొని వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఎపిలో కల్తీ నెయ్యి మంటలు !

తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫరవాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపేడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్దోషులమని చెప్పుకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాందం కల్తీనెయ్యితో తయార య్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్చకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్టు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగి పోయాయి. ఈ క్రమంలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని







రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టెరియిన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది. కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ఫ్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతు న్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చా యి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు. రేపు మరోకరు అధికారం లోకి వస్తే మరిన్ని దాడులు జరగవని చెప్పలేం. అందువల్ల ఇలాంటి దాడి రాజకీయాలను తిప్పి కొట్టాల్సిందే. ప్రజలు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

---

# జీవన్ రెడ్డి వర్గీయులకు మొండిచేయి

**జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ అనుచరులకు పెద్దపీట**

**కాంగ్రెస్ తీరుతో మరోమారు తీవ్ర అసంతృప్తిలో జీవన్ రెడ్డి**

**జగిత్యాల,ఫిబ్రవరి 3:** జగిత్యాల జిల్లాలో మున్సిపల్ టిక్కెట్ల కేటాయింపు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కనున్నల్లోనే కేటాయించారు. ఆయన సూచించిన వారికే టిక్కెట్లు దక్కాయి. దీంతో కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి మోమారు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల టికెట్ల పంపిణీ విషయంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సీట్ల పంపకంలో.. తన గొంతు కోశారని, కాంగ్రెస్ అధిష్ఠానం తన వర్గానికి న్యాయం చేయలేదని అనుచరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 వార్డులు ఉండగా.. 29 టికెట్లు ఎమ్మెల్యే ఎం.సంజయ్ కుమార్ వర్గానికి, 21 టికెట్లు జీవన్ రెడ్డి వర్గానికి పార్టీ అధిష్ఠానం కేటాయించి నట్లు సమాచారం. ఈ అంశం జీవన్ రెడ్డి వర్గంలో మరింత అసంతృప్తిని పెంచినట్లు తెలుస్తోంది. మరోవైపు ఏడాదిన్నర కాలంగా సంజయ్ కుమార్, జీవన్ రెడ్డి మధ్య విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సంజయ్‌కు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడంపై జీవన్ రెడ్డి గతంలోనే ఘాటుగా విమర్శించారు. ఇప్పుడు టికెట్ల అంశంతో ఆ విభేదాలు మరింత ముదిరినట్టు తెలుస్తోంది.



మున్సిపాలిటీ టికెట్ల కేటాయింపులో జీవన్ రెడ్డి రియాక్షన్‌పై జిల్లాలో ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ క్యాంప్ ఆఫీస్ వద్ద భద్రతా ఏర్పాట్లు పెంచారు పోలీసులు. కాంగ్రెస్ పార్టీలో జీవన్ రెడ్డి భవిష్యత్తు క్లైమాక్స్‌కు చేరుకుందనే చర్చలు జోరుగా వినిపిస్తున్నాయి.

# సీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం

**రేవంత్ రెడ్డి విమర్శలపై మండిపడ్డ హరీష్ రావు**

**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** కేసీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం పెట్టుకున్న రేవంత్ రెడ్డి తన అజీర్తిని, అక్కసును మరోసారి బయటపెట్టారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీష్ రావు మండిపడ్డారు. హేట్ స్పీచ్ అంటే ఏమిటో చెప్పడానికి పుస్తకాలు అవసరం లేదు.. రేవంత్ రెడ్డి ప్రసంగాలు చాలు. అమెరికా వెళ్లి హార్వర్డ్ లో నాలుగు రోజులు చదువుకున్నా.. రేవంత్ రెడ్డి తన వెనకటి గుణం మాత్రం మార్చుకోలేదు. కనీస సంస్కారం రాలేదు. చిల్లర మాటల్లో, వెకిలి చేతల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారుహైదరాబాద్‌లో జరిగిన రావి నారాయణ రెడ్డి జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై హితబోధ చేసిన కొద్ది నిమిషాలు కూడా గడవకముందే, అదే వేదికపై రేవంత్ రెడ్డి తన అసలు స్వభావాన్ని, తన మాటల ద్వారానే బయటపెట్టుకున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ముగియకముందే, రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారు. విద్వేష రాజకీయాలకు, నరంలేని నాలుకతో విషం చిమ్మే కుసంస్కారానికి నిలువెత్తు నిదర్శనం రేవంత్ రెడ్డి అంటూ విమర్శించారు. దేశానికి గాంధీ జాతిపిత అయినట్లే, తెలంగాణను సాధించిన కేసీఆర్ జాతి పితనే. రేవంత్ రెడ్డినాలుగు కోట్ల ప్రజలు ఏకమై స్వరాష్ట్రం కోసం కొట్లాడుతుంటే ఆంధ్రా పాలకుల బూట్లు తుడుస్తున్న నీకు కేసీఆర్ గురించి, తెలంగాణ ఉద్యమం గురించి ఎలా తెలుస్తుందన్నారు.



ఉద్యమకారుల పైకి తుపాకి ఎక్కుపెట్టిన నీకు ఉద్యమకారుల గురించి మాట్లాడే హక్కు ఉందా రేవంత్ రెడ్డి అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రశ్నిస్తే, నిలదీస్తే అరెస్టులు, కేసులతో నిరంకుశంగా వ్యవహరిస్తున్న నీకు ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే హక్కు ఉందా.. రేవంత్ రెడ్డి అని ఘాటు విమర్శలు చేశారు. అధికారాన్ని ప్రజల బాగు కోసం కాకుండా, ప్రతిపక్షాలపై రాజకీయ కక్షల కోసం వినియోగిస్తున్న నీకు అధికార దుర్విని యోగం గురించి మాట్లాడే హక్కు ఉందా.. రేవంత్ రెడ్డి అన్నారు. లక్కీ లాటరీలో ముఖ్యమంత్రి అయిన నీకు ఇవన్నీ ఎలా తెలుస్తా యి..? ఎలా అర్థం అవుతాయి రేవంత్ ? నువ్వు అమెరికా లోని హార్వర్డ్ వెళ్లినా, అంతరిక్షం వెళ్లినా నీ చెత్త బుద్ధి మారదు, నోటి మురికిపోదు అన్నది సుస్పష్టమైందని హరీష్ రావు ఎద్దేవా చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో జమాఖర్చులపై నిఘా

**•ప్రతిపైసనూ**

**లెక్కించనున్న అధికారులు**

**నిజామాబాద్,ఫిబ్రవరి 3:** మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లపై అభ్యంతరాల పరిశీలన, పరిష్కారం సోమవారం జరిగింది. మంగళవారం ఉపసంహరణలకు చివరి తేదీ కావడంతో ఎవరు బరిలో ఉన్నారన్నది ప్రకటించనున్నారు. పోలింగ్ ఈనెల 11న జరుగనుండగా మంగళవారం నుంచి ఎన్నికల ప్రచారంపై అభ్యర్దులు చేసే ఖర్చు లెక్కింపు అధికారికంగా అమలులోకి వస్తుంది. ఎన్నికల ఖర్చును నిశితంగా తనఖీ చేస్తారన్న విషయాన్ని ప్రతీ అభ్యర్థి గుర్తుంచుకోవాలని అధికారులు సూచించారు. ఖర్చు రిజిస్టర్‌ను నిర్వ హిస్తున్నారా? ప్రతీ ఖర్చుకు బిల్ లేదా రశీదు ఉందా? ఖర్చు పరిమితి దాటిందా? పార్టీ చేసిన ఖర్చు మీ ఖర్చులో చూపించారా?, సోష ల్ మీడియా ఖర్చు చేపించారా? ప్రచారానికి ఎన్ని వాహనాలు వాడుతున్నారు? అనుమతి తీసుకున్నారా? వాహనాలపై ఫ్లెక్సీలు అనుమతి మేరకే ఉన్నాయా? ర్యాలీలు, రోడ్ షోలు అనుమతి తీసుకున్నారా? తదితర వాటిని తనిఖీ చేస్తారు. కనుక మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎన్నికల సంఘం నిర్దేశిరచిన నియమ నిబంధనలను తూ.చ. తప్పక పాటించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారానికి గడువు వారం రోజులే ఉండడంతో బరిలో నిలిచన అభ్యర్థులు హైరానా పడుతున్నారు. మరోవైపు అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఖర్చు పరిమితిపై ఎన్నికల అధికారులు లెక్కింపు చేపట్టనున్నారు. పార్టీ అభ్యర్థి అయినా, స్వతంత్ర అభ్యర్థి అయినా ఇద్దరికీ ఖర్చు పరిమితి ఒకేలా ఉంటుంది. నగర పంచాయతీలకు రూ.2లక్షలు, గ్రేడ్3 మున్సిపాలిటీలకు రూ.3లక్షల వరకు, గ్రేడ్ 2 మున్సిపాలిటీలకు రూ.4లక్షల వరకు, గ్రేడ్1 మున్సిపాలిటీలకు రూ.5లక్షల వరకు అభ్యర్థులు ఖర్చు చేయవచ్చు. ఫ్లెక్సీలు, బ్యానర్లు, వాహనాల అద్దె, మైక్ లేదా డీజే, సభలు, సమావేశాల నిర్వహణ, సో షల్ మీడియా ప్రచారం, కార్యకర్తలకు భోజనాలు, తాగునీరుపై పెట్టిన వ్యయాలన్నిటినీ ఎన్నికల ఖర్చు కిందే లెక్కిస్తారు. పార్టీ చేసిన ఖర్చు కూడా అభ్యర్థి ఖర్చుగానే పరిగణిస్తారు. ప్రతీ అభ్యర్థి తప్పనిసరిగా ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ నిర్వహించాలి. ఎన్నికల అధికారికి మధ్యలో, ఎన్నికల తర్వాత 30 రోజులలోపు రిజిస్టర్ తప్పక చూపించాలి. ఖర్చుల పరిమితి మించితే ఎన్నిక రద్దయ్యే ప్రమాదం ఉంది. అనర్హత వేసే, భవిష్యత్తు ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించే అవకాశం ఉంది. ఎన్నికల ఖర్చు విషయంలో పార్టీ అభ్యర్థికి ప్రత్యేక సడలింపు అంటూ ఏమీ ఉండదు. స్వతంత్ర అభ్యర్థికీ అదే




పరిమితి వర్తిస్తుంది. అభ్యర్థుల ఖర్చులపై అధికారులు గట్టి నిఘా వేసి ఉంచుతారు. ప్రతీ రూపాయి లెక్కిస్తారు. అయితే అభ్యర్థి అనుమతితో లేదా ఆదేశంతో జరిగిన ప్రతీ ఖర్చు కచ్చితంగా లెక్కలోకి వస్తుంది.

# భారత్ టైటిల్‌ను నిలబెట్టుకోవాలని ఆకాంక్షిస్తున్నా..

- పాండ్యా, అర్షదీప్ సింగ్ కీలక పాత్ర పోషిస్తారు
- భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడి



2026 టీ20 ప్రపంచకప్‌లో భారత్ గెలుపు అవకాశాలపై రోహిత్ శర్మ కీలక విషయాలు మాట్లాడారు. హార్దిక్ పాండ్యా, అర్షదీప్ సింగ్ కీలక పాత్ర పోషిస్తారని, వారి ఆల్ రౌండ్ నైపుణ్యం, డెత్ ఓవర్ల బౌలింగ్‌కు ప్రాధాన్యతనిచ్చారు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి సవాల్‌గా మారతారని, వికెట్ తీసే బౌలర్లకే తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న 2026 టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా గెలుపు అవకాశాలపై భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మెగా టోర్నీలో భారత్ టైటిల్‌ను నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. జట్టులో హార్దిక్ పాండ్యా, అర్షదీప్ సింగ్ పాత్ర అత్యంత కీలకమని రోహిత్ నొక్కి చెప్పారు. ముఖ్యంగా హార్దిక్ పాండ్యా అందించే ఆల్ రౌండ్ బ్యాలెన్స్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు పెద్ద ఊరటనిస్తుందని తెలిపారు. అర్షదీప్ సింగ్ డెత్ ఓవర్లలో అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాడని, 2024 ఫైనల్‌లో అతని ప్రదర్శనను ప్రశంసించారు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి సవాల్‌గా మారతారని పేర్కొన్న రోహిత్..

# కొలంబోలో అడుగుపెట్టిన పాకిస్తాన్ టీమ్

**వివాదాల మధ్యే శ్రీలంకకు పాకిస్తాన్ జట్టు**

**ఫిబ్రవరి 7న నెదర్లాండ్స్‌తో తొలి మ్యాచ్**



ఐసీసీ టీ - 20 వరల్డ్ కప్ 2026 కోసం పాకిస్తాన్ జట్టు కొలంబో చేరుకుంది. అయితే, భారత్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలనే ప్రభుత్వ ఆదేశాలతో క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ నిర్ణయం వల్ల పాకిస్తాన్ ఆర్థికంగా నష్టపోవడంతో పాటు టోర్నీ ఆదాయంపై కూడా ప్రభావం పడనుంది. మాజీ ఆటగాళ్లు ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు తెలుపుతుండగా, ఐసీసీ పునరాలోచించాలని సూచించింది. ఫిబ్రవరి 15న అసలు ఏం జరుగుతుందో చూడాలి!ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026కు ముందు పాకిస్తాన్ జట్టు శ్రీలంక రాజధాని కొలంబోకు చేరుకుంది. భారత్‌తో జరగాల్సిన కీలక మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసే అంశంపై కొనసాగుతున్న వివాదాల మధ్యే పాకిస్తాన్ జట్టు శ్రీలంకకు రావడం ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.సల్మాన్ అలీ ఆఘా నాయకత్వంలో ఉన్న 15 మంది సభ్యుల పాకిస్తాన్ జట్టు సోమవారం కొలంబో చేరుకుంది. భారత జట్టుతో ఫిబ్రవరి 15న జరగాల్సిన మ్యాచ్‌లో పాల్గొనవద్దని పాకిస్తాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో, ఈ నిర్ణయం చుట్టూ పెద్ద ఎత్తున వివాదం నెలకొంది.టోర్నీకి ముందు సన్నాహాలపై ప్రస్తుతం పాకిస్తాన్ జట్టు దృష్టి సారించింది. మంగళవారం ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చిన జట్టు, బుధవారం ఐర్లాండ్‌తో జరిగే ఏకైక వార్మప్ మ్యాచ్‌లో పాల్గొననుంది. ఈ మ్యాచ్ సింహళీస్ స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో జరగనుంది. ఇదే మైదానం గ్రూప్-ఏలో పాకిస్తాన్ ఆడే మూడు మ్యాచ్‌లకు వేదిక కానుంది.గ్రూప్-ఏలో పాకిస్తాన్‌తో పాటు డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, అమెరికా, నెదర్లాండ్స్, నమీబియా జట్లు ఉన్నాయి. పాకిస్తాన్ ఫిబ్రవరి 7న నెదర్లాండ్స్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. అయితే భారత్ మ్యాచ్ బాయ్‌కాట్ అంశంపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రస్తుతం కఠిన పరిస్థితుల్లో చిక్కుకుంది. ఈ నిర్ణయాన్ని పునరాలోచించాలని ఐసీసీ ఇప్పటికే సూచించినట్లు సమాచారం. భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే పాకిస్తాన్ భారీ ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందని ఐసీసీ హెచ్చరిస్తున్నట్లు తెలుస్తోంది.భారత్--పాకిస్తాన్ మ్యాచ్ జరగకపోతే టోర్నీ ఆదాయంపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది. ప్రసార హక్కుల సంస్థ జియోస్టార్ ఇప్పటికే తమ ఒప్పందంపై పునర్విమర్శ కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ మ్యాచ్ లేకపోతే ప్రకటనల ద్వారా రూ.200 నుంచి రూ.250 కోట్ల వరకు నష్టం వాటిల్లే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 10 సెకన్ల ప్రకటనకు రూ.40 లక్షల వరకు వసూలు చేసే స్థాయిలో ఈ మ్యాచ్‌కు ఆదరణ ఉంది.మాజీ కెప్టెన్లు షాహిద్ అఫ్రిది, మహమ్మద్ యూసుఫ్, రషీద్ లతీఫ్, మొయిన్ ఖాన్, సర్ఫరాజ్ అహ్మద్, మొహ్సిన్ ఖాన్ లాంటి పలువురు మాజీ క్రికెటర్లు ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు తెలుపుతూ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే టోర్నీ ప్రారంభానికి సమయం దగ్గర పడుతుండటంతో, పాకిస్తాన్ తుది నిర్ణయం ఏవిధంగా ఉంటుందన్నది అంతర్జాతీయ క్రికెట్ వర్గాల్లో ఆసక్తిగా మారింది.



# తారాజువ్వలా ఇషాన్ కిషన్

- గత 4 మ్యాచ్‌ల్లోనూ అదరగొట్టిన ఇషాన్
- టి20 ప్రపంచకప్‌లో ఓపెనర్‌గా బరిలోకి!?
- అభిషేక్ తో ఇన్నింగ్స్ ప్రారంభించే చాన్స్

టి20 ప్రపంచకప్ 2026 వచ్చే శనివారం ఆరంభం కానుంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టి20 ప్రపంచకప్ జరగనుంది. ఈసారి మెగా టోర్నీలో పాల్గొనే జట్ల సంఖ్య పెరిగింది. మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి. భారత్ గ్రూప్ 'ఎ'లో ఉంది. ఇదే గ్రూప్‌లో నెదర్లాండ్స్, నమీబియా, అమెరికా, పాకిస్తాన్ జట్లు కూడా ఉన్నాయి. ఈ టి20 ప్రపంచకప్ జట్టులో డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో భారత జట్టు బరిలోకి దిగుతోంది. 2007లో టి20 ప్రపంచకప్ మొదటిసారి జరగ్గా.. టీమిండియా విశ్వవిజేతగా నిలిచింది. ఇక ఆ తర్వాత 2024లో టి20 ప్రపంచకప్ నెగ్గింది. ప్రస్తుతం భారత జట్టు పటిష్ఠంగా ఉంది. టి20 ప్రపంచకప్ ముందు ఒక బ్యాటర్ ప్రత్యర్థులను వణికిస్తున్నాడు. ఇటీవలె న్యూజిలాండ్‌తో జరిగిన టి20 సిరీస్‌లో ఎవరూ ఊహించని విధంగా ఇషాన్ కిషన్ రెచ్చిపోయాడు. తిలక్ వర్మ గాయం కారణంగా ఆ సిరీస్‌కు దూరమయ్యాడు. ఫలితంగా భారత జట్టుకు దూరమయ్యాడు. దాంతో అతడి స్థానంలో ఇషాన్ కిషన్ తుది జట్టులోకి వచ్చాడు. మొత్తం 4 మ్యాచ్‌ల్లోనూ అదరగొట్టాడు. ఒక సెంచరీ.. మరో అర్ధ సెంచరీ బాదాడు.ఇక అదే సమయంలో సంజూ సామ్సన్ పేలవ ప్రదర్శన చేశాడు. ఫలితంగా ఫిబ్రవరి 7 నుంచి ఆరంభమయ్యే టి20 ప్రపంచకప్‌లో టీమిండియా ఓపెనర్‌గా ఇషాన్ కిషన్ బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రస్తుతం అతడు సూపర్ ఫామ్‌లో ఉండటంతో టీమ్ మేనేజ్‌మెంట్ అతడిపై నమ్మకం ఉంచింది. ఇప్పటికే అభిషేక్ శర్మ రూపంలో టీమిండియాకు పవర్ ఫుల్ ఓపెనర్ ఉన్నాడు. అతడికి ఇషాన్ తోడైతే ప్రపంచకప్‌లో టీమిండియాను ఆపడం ఎవరి తరం కాదు. 2023లో ఇషాన్ కిషన్ తారాజువ్వలా దూసుకొచ్చాడు. ఆ ఏడాది జరిగిన ఆసియా కప్‌లో అదరగొట్టాడు. దాంతో వన్డే ప్రపంచకప్ జట్టుకు ఎంపికయ్యాడు. అయితే అతడికి ప్లేయింగ్ ఎలెవెన్‌లో అవకాశాలు రాలేదు. అనంతరం అతడు తీసుకున్న తొందరపాటు నిర్ణయాల వల్ల రెండేళ్లపాటు ఆటకు దూరమయ్యాడు.2025 నుంచి అతడి ఆటతీరు మారింది.గతేడాది జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్ఖండ్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. సంచరీల మీద సెంచరీలు బాదాడు. తన జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టాడు. అనంతరం జరిగిన విజయ్ హజారే ట్రోఫీలో కూడా రాణించాడు. ఫలితంగా అతడికి బీసీసీఐ నుంచి పిలుపొచ్చింది. బ్యాకప్ వికెట్ కీపర్‌తో పాటు బ్యాకప్ ఓపెనర్‌గా అతడిని తీసుకున్నారు.ఇక కివీస్‌తో జరిగిన టి20 సిరీస్‌లో సంజూ సామ్సన్ విఫలం కావడం.. ఇషాన్ కిషన్ రెచ్చిపోవడంతో టీమిండియా ప్లేయింగ్ ఎలెవెన్ సమీకరణాలు మారిపోయాయి. టి20 ప్రపంచకప్‌లో ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు.

# సందిగ్ధంలో సంజూ శాంసన్ కెరీర్



టీ20 ప్రపంచకప్ 2026 ముంగిట టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ కెరీర్ ఇప్పుడు ఒక సందిగ్ధంలో పడింది. కివీస్‌తో జరిగిన సిరీస్‌లో ఘోరంగా విఫలమైన సంజూకి, సౌతాఫ్రికాతో జరగబోయే వార్మప్ మ్యాచ్ ఇప్పుడు చావోరేవో లాంటిది. ఈ ఒక్క మ్యాచ్‌లో సంజూ మెరిస్తేనే మెయిన్ టీమ్‌లో చోటు దక్కుతుంది, లేదంటే బెంచ్‌కే పరిమితం కాక తప్పదు. టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి ముందు సంజూ శాంసన్ ఫామ్ భారత క్రికెట్ అభిమానులను తీవ్రంగా కలవరపెడుతోంది. న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో సంజూ దారుణంగా విఫలమయ్యాడు. ఐదు మ్యాచ్‌ల్లో కలిపి కేవలం 46 పరుగులు మాత్రమే చేసి, 9.2 సగటుతో తన దయనీయ స్థితిని చాటుకున్నాడు. అదే సమయంలో జట్టులోకి వచ్చిన ఈషాన్ కిషన్ కేవలం నాలుగు మ్యాచ్‌ల్లోనే ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో 215 పరుగులు బాదేసి, తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. ఇప్పుడు సంజూ గనుక తనను తాను నిరూపించుకోకపోతే ప్లేయింగ్ ఎలెవన్ నుంచి ఉద్వాసన తప్పదు. బుధవారం నవీ ముంబై వేదికగా సౌతాఫ్రికాతో భారత్ వార్మప్ మ్యాచ్ ఆడనుంది. విచిత్రం ఏమిటంటే.. ఇది కేవలం ప్రాక్టీస్ మ్యాచ్ అయినప్పటికీ దాదాపు 35 వేల టికెట్లు అమ్ముడైపోయాయి. స్టేడియం మొత్తం హౌస్‌ఫుల్ కాబోతోంది. ఇంత భారీ జనం మధ్య సంజూ గనుక మెరుపు ఇన్నింగ్స్ ఆడితే, సెలెక్టర్ల మనసు మళ్లీ మారే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లో సంజూకి అవకాశం దక్కుతుందా? దక్కితే దాన్ని వినియోగించుకుంటాడా? అన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రపంచకప్ ఆరంభంలో భారత్ జట్టు యూఎస్ఏ, నమీబియా వంటి చిన్న జట్లతో తలపడనుంది. ఆ మ్యాచ్‌ల్లో చోటు దక్కాలంటే సౌతాఫ్రికాపై సంజూకి మంచి స్కోరు అవసరం. ఈషాన్ కిషన్ ఫుల్ ఫామ్‌లో ఉండటం వల్ల ఓపెనింగ్‌లో రోహిత్, విరాట్ స్థానాల తర్వాత కిషన్ పేరు వినిపిస్తోంది. సంజూ గనుక మిడిల్ ఆర్డర్‌లో సత్తా చాటకపోతే, టీమ్ కాంబినేషన్ నుంచి అతడిని పక్కన పెట్టడం ఖాయం. ఒకరకంగా చెప్పాలంటే సంజూ శాంసన్‌కు ఇది ఫైనల్ లాంటి పరీక్ష. సంజూ శాంసన్ టాలెంట్ పై ఎవరికీ అనుమానం లేదు, కానీ నిలకడలేమి అతడిని ఎప్పుడూ ఇబ్బంది పెడుతోంది. గత రెండేళ్లుగా ఐపీఎల్‌లో బాగా ఆడుతున్నప్పటికీ, బ్లూ జెర్సీలో సంజూ ఇంకా తన ముద్ర వేయలేకపోయాడు. మరోవైపు యువ ఆటగాళ్ల పోటీ పెరిగిపోవడంతో సంజూకి ఈ సౌతాఫ్రికా మ్యాచ్ మలుపుగా మారాలి. ఇక్కడ రన్స్ వస్తే సంజూ హీరో, లేదంటే ప్రపంచకప్ ఆశలు గాలిలో దీపంలా మారుతాయి.

# ద్రవిడ్ సేన ముందు గంభీర్ టీమ్ జుజుబీ

- టీమిండియా మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ ప్రారంభానికి ముందు టీమిండియా మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గత టీ20 ప్రపంచకప్ 2024లో విజేతగా నిలిచిన భారత జట్టుతో పోల్చితే ప్రస్తుత టీమ్ బలంగా ఉన్నప్పటికీ, చాలా విషయాల్లో వెనుకంజలో ఉందన్నాడు. రాహుల్ ద్రవిడ్ పర్యవేక్షణలోని రోహిత్ సేన.. ప్రస్తుత గంభీర్ పర్యవేక్షణలో సూర్య టీమ్ కంటే గొప్పదని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024 టోర్నీలో రోహిత్ శర్మ సారథ్యంలో భారత జట్టు విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ గెలుపుతో 11 ఏళ్ల ఐసీసీ టైటిల్ నిరీక్షణకు రోహిత్ సేన తెరదించింది. సౌతాఫ్రికాతో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో విజయం సాధించిన భారత్ రెండో టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను ముద్దాడింది. కీలకమైన సమయాల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా అనుభవం భారత విజయానికి కలిసొచ్చింది.ఈ విజయానంతరం ఈ ముగ్గురు ఆటగాళ్లు అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికారు. దాంతో భారత టీ20 క్రికెట్‌లో ఒక శకం ముగిసింది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో మరో జట్టు రెడీ అయ్యింది. గత రెండేళ్లలో 9 ద్వైపాక్షిక సిరీస్‌లను సూర్యసేన గెలిచి హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. తాజాగా అధికారిక బ్రాడ్‌కాస్టర్ షోలో మాట్లాడిన అనిల్ కుంబ్లే.. రోహిత్ సేన గొప్పదని అభిప్రాయపడ్డాడు. 'అనుభవం గురించి మాట్లాడితే టీమిండియా ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లను కోల్పోయింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించారు. జట్టు సమతూకం గురించి మాట్లాడితే సూర్యసేన బలంగా ఉంది. ఎందుకంటే ఈ జట్టులో చాలా బౌలింగ్ ఆప్షన్స్ ఉన్నాయి. బ్యాటింగ్‌లో దూకుడైన అప్రోచ్‌తో భీకరంగా కనిపిస్తోంది. అయితే ఈ టోర్నీ సవాల్‌గా ఉంటుంది. 2024లో పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. ఈ జట్టు కంటే రోహిత్ సేన 10 శాతం ముందుందని చెబుతాను. 2024 టీ20 ప్రపంచకప్ ఫైనల్లో విరాట్ కోహ్లీ, అక్షర్ పటేల్ తీవ్ర ఒత్తిడిలో మెరుగైన ప్రదర్శన కనబర్చారు.

# సరికొత్త చరిత్ర సృష్టించిన దీప్తి శర్మ



అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో భారత స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఐసీసీ తాజాగా విడుదల చేసిన టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ ప్రపంచ నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. తన కెరీర్‌లో ఈ అరుదైన మైలురాయిని అందుకోవడం ఇదే తొలిసారి. మరోవైపు టీమిండియా ఓపెనర్ స్మృతి మంధానకు వన్డే ర్యాంకింగ్స్‌లో నిరాశ ఎదురైంది. విశాఖపట్నంలో శ్రీలంకతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో దీప్తి శర్మ అద్భుత ప్రదర్శన చేసింది. కేవలం 20 పరుగులు ఇచ్చి ఒక కీలక వికెట్ పడగొట్టడంతో పాటు పొదుపుగా బౌలింగ్ చేసింది. ఈ ప్రదర్శనతో ఆమెకు 737 రేటింగ్ పాయింట్లు లభించాయి. తద్వారా ఆస్ట్రేలియా పేసర్ అనాబెల్ సదర్‌ల్యాండ్ (736)ను ఒక్క పాయింట్ తేడాతో వెనక్కి నెట్టి దీప్తి అగ్రస్థానానికి చేరుకుంది. 2025 వన్డే ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన దీప్తి, ఇప్పుడు టీ20ల్లోనూ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన తన అగ్రస్థానాన్ని కోల్పోయింది. సౌతాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్, ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో వరుస సెంచరీలు బాది 820 రేటింగ్ పాయింట్లతో నంబర్-1 స్థానానికి చేరుకుంది. దీనితో స్మృతి 811 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయింది. అయితే టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మాత్రం స్మృతి మూడో స్థానంలో కొనసాగుతూ తన సత్తా చాటుతోంది. టీ20 బ్యాటింగ్ విభాగంలో జెమీమా రోడ్రిగ్స్ భారీగా పుంజుకుంది. శ్రీలంకపై 44 బంతుల్లో 69 పరుగులతో అజేయంగా నిలిచి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్?గా ఎంపికైన జెమీమా, ఏకంగా ఐదు స్థానాలు ఎగబాకి 9వ ర్యాంకుకు చేరుకుంది. ప్రస్తుతం టీ20 బ్యాటింగ్ టాప్-10లో స్మృతి మంధాన (3), జెమీమా రోడ్రిగ్స్ (9), షెఫాలీ వర్మ (10) ముగ్గురు భారత క్రీడాకారిణులు ఉండటం విశేషం. భారత పేసర్ అరుంధతి రెడ్డి కూడా తన ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకుంది. ఐదు స్థానాలు మెరుగుపరుచుకుని 36వ ర్యాంకుకు చేరుకుంది. ఇక ఆల్‌రౌండర్ విభాగంలో దీప్తి శర్మ మూడో స్థానంలో ఉండగా, వెస్టిండీస్ కెప్టెన్ హేలీ మాథ్యూస్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. సౌతాఫ్రికా ప్లేయర్ సునే లూస్ కూడా బ్యాటింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో గణనీయమైన వృద్ధిని సాధించింది.




# తారక్‌తోనే గాడ్ ఆఫ్ వార్

గాడ్ ఆఫ్ వార్ ..టాలీవుడ్ లో ఈ సినిమా చుట్టూ నడుస్తున్న డిస్కషన్ మరే సినిమాకు ఇటీవల కాలంలో జరగలేదేమో. మొదట ఈ సినిమా అల్లు అర్జున్ హీరోగా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వస్తుందని ప్రకటించారు. కానీ బన్నీ నటించిన పుష్ప తర్వాత సీన్ మారింది. పాన్ ఇండియా మార్కెట్ పై కన్నేసిన బన్నీ తెలుగు దర్శకులతో సినిమా చేసే ఇంట్రెస్ట్ చూపలేదు. దాంతో త్రివిక్రమ్ ఈ కథని ఎన్టీఆర్ చేయాలనీ డిసైడ్ అయ్యాడు. ఎన్టీఆర్ కు కథ చెప్పడం అందుకు ఓకే చెప్పడం కూడా జరిగింది. ఎన్టీఆర్ కూడా కుమారస్వామికు సంబంధించి బుక్ ను చదువుతూ మీడియా కంటపడంతో త్రివిక్రమ్ ఎన్టీఆర్ సినిమా ఫిక్స్ అని న్యూస్ హల్ చల్ చేసాయి. యుద్దానికి అధిపతిగా, దైవ స్వరూపంగా తారక్ నటన మరియు ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇంతకుముందు ఎన్నడూ చూడని విధంగా ఒక విజువల్ గ్రాండియర్‌గా త్రివిక్రమ్ ఈ కథను సిద్ధం చేసాడని టాక్ వినిపించింది. కానీ మొన్నామధ్య ఈ సినిమాని అల్లు అర్జున్ చేయాలనుకుంటున్నట్టు బాలీవుడ్ మీడియాతో ఫేక్ ప్రాపగాండా చేశారు. దాంతో అసలు ఈ సినిమా ఎవరితో ఉంటుందా అని కన్ఫ్యూజ్ అయ్యారు సినిమా ప్రేక్షకులు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా అన్ని గందరగోళాల తర్వాత చివరికి తారక్ వద్దకు వచ్చి చేరింది. ప్రస్తుతం ఎన్టీఆర్ చేస్తున్న ప్రశాంత్ నీల్ సినిమా జూన్ 2026 నాటికి పూర్తి కానుంది. ఆ వెంటనే అంటే 'గాడ్ ఆఫ్ వార్ సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ లోపు త్రివిక్రమ్ ప్రస్తుతం చేస్తున్న వెంకీ సినిమా పూర్తి చేసి, ఈ పౌరాణిక చిత్రం కోసం ప్రీ-ప్రొడక్షన్ పనులను పక్కాగా సిద్ధం చేస్తున్నారు. హారిక హాసిని క్రియేషన్స్ మరియు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ సినిమాను పాన్-వరల్డ్ స్థాయిలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాయి.

# భాగ్యశ్రీ 'పానీపూరి' పంచ్

అందం ఉంది... ప్రతిభ ఉంది.. కానీ లక్ కలిసి రావడం లేదు... దీంతో వరుస ఫ్లాపులు ఎదుర్కొని డీలా పడిపోయింది భాగ్యశ్రీ. అయితే ప్రతి ఫ్లాప్ నుంచి అంతో ఇంతో నేర్చుకుంటున్న ఈ బ్యూటీ ప్రతి సినిమాలో నటన పరంగా ఫైన్ అవుతూనే ఉంది. సినిమాలు ఫ్లాపులైనా కానీ, నటిగా ఏనాడూ భాగ్యశ్రీ ఫ్లాప్ కాలేదు. అందుకే ఈ భామకు బ్యాక్ టు బ్యాక్ అవకాశాలు వస్తున్నాయి. మాస్ మహారాజా రవితేజ సరసన -మిస్టర్ బచ్చన్- సినిమాతో డెబ్యూ ఇచ్చిన ఈ బ్యూటీ ఆరంభమే పెద్ద ఫ్లాప్ ని ఎదుర్కొంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సరసన నటించిన -కింగ్ డమ్- మరో పెద్ద నిరాశ. ఇటీవలే విడుదలైన రామ్ పోతినేని -ఆంధ్రా కింగ్ తాలూకా- అయినా తనను గట్టున పడేస్తుందని చాలా ఆశించింది. కానీ మరోసారి నిరాశే ఎదురైంది. ఈ సినిమాకి విమర్శకుల నుంచి ప్రశంసలు వచ్చినా, భాగ్యశ్రీ- రామ్ జంట కెమిస్ట్రీకి మంచి మార్కులే వేసినా కానీ, ఆశించిన స్థాయి విజయం దక్కలేదు. ఇది కేవలం యావరేజ్ గా మాత్రమే మిగిలిపోవడం మరోసారి భాగ్యశ్రీని కుంగదీసింది. వరుస పరాజయాల కెరీర్ లో దుల్కర్ సల్మాన్ సరసన నటించిన కాంత ఫలితం కొంత ఊరట. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద యావరేజ్ విజయం సాధించినా, ఇందులో భాగ్యశ్రీ నట ప్రదర్శనకు క్రిటిక్స్ మంచి మార్కులు వేసారు. భాగ్యశ్రీ ఫ్లాపులు, యావరేజుల్లో నటించినా కానీ తన నటప్రదర్శన విషయంలో నిరాశపరచలేదనే మంచి పేరు తెచ్చుకుంది. ఇప్పటికీ గెలుపుపై పట్టుదలగా కనిపిస్తోంది. హోప్‌ని విడిచిపెట్టలేదు. ప్రస్తుతం అఖిల్ అక్కినేని సరసన -లెనిన్- అనే చిత్రంలో నటిస్తోంది ఈ బ్యూటీ. ఇది విలేజ్ బ్యాక్ డ్రాప్ సినిమా అయినా ఇందులో భాగ్యశ్రీ పాత్రకు చాలా ప్రాధాన్యత ఉందని తెలుస్తోంది. భాగ్యశ్రీ ప్రస్తుతం సోషల్ మీడియాల్లో స్పీడ్ గానే ఉంది. అయితే ఈ భామ ఎప్పుడూ హద్దు మీరని, డీసెంట్ ఫోటోషూట్లతో అభిమానుల్లో ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. తాజాగా మరోసారి అలాంటి ఒక ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది.





# ఉస్తాద్.. ఇంకెప్పుడు క్లారిటీ వచ్చేది..?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ షూటింగ్ పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీగా ఉన్నా.. విడుదల తేదీ మాత్రం ఇంకా ఫిక్స్ కాకపోవడం హాట్ టాపిక్ గా మారింది. ముఖ్యంగా బాబాయ్ కోసం అబ్బాయి వెయిటింగ్ అన్నట్టుగా సినిమా పరిస్థితి మారిందన్న చర్చ ఇండస్ట్రీలో వినిపిస్తోంది.

ముందుగా సినిమాను సమ్మర్ లో విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. ఆ మేరకు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా వేగంగా పూర్తి చేస్తున్నారు. రీసెంట్ గా దర్శకుడు హరీష్ శంకర్, నిర్మాతలు డబ్బింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. త్వరలోనే పవన్ కళ్యాణ్ కూడా తన డబ్బింగ్ పార్ట్ ను పూర్తి చేయనున్నారని సమాచారం. ఆర్ఆర్, ఫైనల్ మిక్సింగ్ పూర్తయితే సినిమా పూర్తిగా రిలీజ్ కు సిద్ధమవుతుంది.టెక్నికల్ గా అన్నీ రెడీ అయినప్పటికీ అసలు అడ్డంకి రిలీజ్ డేట్ దగ్గరే. మార్చి నెలలో వరుసగా పాన్ ఇండియా సినిమాలు థియేటర్లకు క్యూ కడుతుండటంతో మేకర్స్ తర్జనభర్జనలు పడుతున్నారు. ధురంధర్ 2, టాక్సిక్, ప్యారడైజ్, పెద్ది వంటి భారీ చిత్రాలు ఇప్పటికే తమ తేదీలను లాక్ చేసుకున్నాయి. అంతటి పోటీలో ఉస్తాద్ భగత్ సింగ్ ను తీసుకురావడం రిస్క్ గా భావిస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న పెద్ది సినిమా రిలీజ్ డేట్ ఇంకా ఫైనల్ కాలేదు. మార్చి 27న రావాల్సిన ఆ చిత్రం వాయిదా పడే అవకాశాలు ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది. దీంతో పెద్ది టీమ్ కొత్త తేదీ ప్రకటించే వరకు ఉస్తాద్ టీమ్ వేచి చూస్తోందని సమాచారం. అంటే బాబాయ్ పవన్ కళ్యాణ్ సినిమా రిలీజ్ కోసం అబ్బాయి రామ్ చరణ్ సినిమా డేట్ క్లారిటీ కోసం వెయిట్ చేస్తున్నట్టు పరిస్థితి కనిపిస్తోంది.పెద్ది వాయిదా పడితే అదే తేదీని ఉస్తాద్ భగత్ సింగ్ లాక్ చేసే ఛాన్స్ ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. అందుకే అధికారిక ప్రకటన ఆలస్యమవుతోందని అంటున్నారు. అవుట్ పుట్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా క్వాలిటీపై దృష్టి పెట్టిన మేకర్స్ సరైన రిలీజ్ విండో కోసం ఎదురుచూస్తున్నారు. మొత్తంగా సినిమా సిద్ధంగా ఉన్నా.. సరైన సమయం కోసం ఎదురుచూపులు మాత్రం కొనసాగుతున్నాయి.

# పారిశుద్ధ్య కార్మికురాలు పద్మకు రజనీకాంత్ సత్కారం



సూపర్ స్టార్ రజనీకాంత్ మరోసారి తన ఉదార స్వభావాన్ని, మంచి మనసును చాటుకున్నారు. నిజాయతీగా వ్యవహరించిన ఓ పారిశుద్ధి కార్మికురాలిని ఇంటికి పిలిచి స్వయంగా సత్కరించారు. ఆమె నిజాయతీని మెచ్చి ఓ బంగారు గొలుసును బహుమతిగా ఇచ్చి అభినందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.వివరాల్లోకి వెళితే, చెన్నైకి చెందిన పద్మ అనే మహిళ పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్నారు. ఈ నెల ప్రారంభంలో టీ నగర్‌లో విధుల్లో ఉండగా, ఆమెకు ఓ పర్సు దొరికింది. దాన్ని తెరిచి చూడగా, అందులో 45 సవర్ల (తులాల) బంగారు ఆభరణాలు ఉన్నాయి. ఏమాత్రం ఆశపడని పద్మ, వెంటనే తన పై అధికారులకు సమాచారం అందించి, ఆ బంగారాన్ని పాండీ బజార్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారణ జరిపి, ఆ ఆభరణాలను అసలు యజమానులకు అందజేశారు.పద్మ నిజాయతీ గురించి తెలిసి పలువురు ఆమెను ప్రశంసించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ స్వయంగా ఆమెను అభినందించి, లక్ష రూపాయల చెక్కును బహుమతిగా అందించారు. తాజాగా ఈ విషయం తెలుసుకున్న సూపర్ స్టార్ రజినీకాంత్, మంగళవారం పద్మను తన నివాసానికి ఆహ్వానించారు. ఆమె నిజాయతీని ప్రశంసించి, ఓ బంగారు గొలుసును బహూకరించారు.పేదలకు కేవలం ఐదు రూపాయలకే పరోటాలు అమ్ముతున్న మధురైకి చెందిన తన వీరాభిమాని రజనీ శేఖర్‌ను కూడా రజనీకాంత్ కొన్ని రోజుల క్రితం ఇలాగే బంగారు గొలుసుతో సత్కరించిన విషయం తెలిసిందే.ఇక సినిమాల విషయానికొస్తే, రజనీకాంత్ ప్రస్తుతం నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో 'జైలర్ 2' సినిమా పనుల్లో ఉన్నారు. దీంతో పాటు, దర్శకుడు సిబి చక్రవర్తితో చేయబోయే సినిమా షూటింగ్ ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభమవుతుందని ఆయన ఇటీవలే పొంగల్ పండుగ సందర్భంగా వెల్లడించారు. కమల్ హాసన్ నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# రెయిన్ మ్యాన్ అంటూ ఆటపట్టించేవారు: మాధవన్



ఇటీవల 'ధురంధర్'లో కనిపించి ఆకట్టుకున్న నటుడు మాధవన్.. ఆ సినిమా షూటింగ్‌లో అందరూ తనను 'రెయిన్ మ్యాన్' అని పిలిచేవారని తెలిపారు. తాను ఎప్పుడు సెట్‌కు వెళ్లినా వర్షం పడేదని అందుకే అందరూ తనను అలా పిలిచేవారని చెప్పారు. ఆ సినిమాలో ఎక్కువ సన్నివేశాలు ఎండ లేకుండా తెరకెక్కించినవేనని.. అవే సినిమాకు మరింత అందాన్నిచ్చాయని తెలిపారు. ఇకపోతే తన గ్యాప్‌పై ఆయన వివరాఉల పంచుకున్నారు. విశ్రాంతి అవసరం అనిపించి నాలుగేళ్లు విరామం తీసుకున్నట్లు నటుడు మాధవన్గ ÷ప్పారు. 2011 నుంచి 2015 వరకూ విరామం తీసుకున్న ఆయన 2016లో 'సాలా ఖదూస్'తో తిరిగి అలరించడం ప్రారంభించారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి పంచుకున్నారు.

'నేను చేస్తున్న పనిపై నిరాశ కలిగింది. అందుకే కొన్ని రోజులు విరామం తీసుకోవాలని భావించా. నాలుగేళ్లు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉన్నాను. కనీసం ప్రకటనల్లో కూడా నటించలేదు. దేశంలో పర్యటించాను. గడ్డం పెంచుకొని చెన్నై చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు భారత్‌లోని ఎన్నో అందమైన ప్రదేశాలకు వెళ్లాను. అక్కడ రిక్షా వాళ్ల దగ్గరనుంచి ప్రతిఒక్కరితో మాట్లాడాను. వాళ్ల జీవనశైలి, వారిని ఇబ్బందిపెట్టే విషయాల గురించి తెలుసుకున్నా. ఆ నాలుగేళ్ల పర్యటన నాకు జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పింది' అని మాధవన్ అన్నారు. విరామం తర్వాత చేయాలనుకున్న పాత్రలపై మరింత స్పష్టత వచ్చిందని మాధవన్ అన్నారు. తాను తిరిగి వచ్చిన తర్వాత ఇండస్ట్రీలో కొందరు దర్శక నిర్మాతలకు ముందుచూపు లేదని తెలుసుకున్నట్లు చెప్పారు. అప్పటి నుంచి కొత్త దర్శకులను వెతుకున్నట్లు వెల్లడించారు.

# 'మన శంకర వరప్రసాద్ గారు' ఓటీటీలోకి




ఈసారి సంక్రాంతి బరిలో మెగాస్టార్ సినిమా 'మన శంకర వరప్రసాద్ గారు' బ్లాక్ బస్టర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీసు రికార్డులను కొల్లగొడుతూ భారీ కలెక్షన్లు రాబట్టింది. ఇప్పటి వరకు ఈ సినిమా కలెక్షన్లు రూ.400 కోట్ల మార్క్ ను చేరినట్లు సమాచారం. ప్రాంతీయ సినిమాల్లో అత్యధిక వసూళ్లు సాధించిన మూవీగా 'మన శంకరవప్రసాద్ గారు' రికార్డుల కెక్కింది. సినిమా విడుదలై మూడు వారాలు గడుస్తున్నా కలెక్షన్లు మాత్రం తగ్గలేదని తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కిన ఈ సినిమాకు మొదటి షో నుంచే మంచి టాక్ వచ్చింది. సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాలో హీరోయిన్ గా నయనతార నటించింది. అతిథి పాత్రలో విక్టరీ వెంకటేశ్ కూడా ఈ సినిమాలో కనిపించారు.క్యాథరీన్ థెరీసా, సచిన్ ఖేడ్కర్, హర్షవర్ధన్, అభినవ్ గోమఠం, శరత్ సక్సేనా తదితరులు వివిధ పాత్రల్లో నటించారు. థియేటర్లలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను జీ 5 సొంతం చేసుకుంది. ఈ నెల 11 నుంచి ఓటీటీలో స్ట్రీమింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది.